

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఐదోసారి సెమీస్‌లో ఇంగ్లండ్....



సంపుటి : 14 సంచిక : 57 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 25-02-2026 పేజీలు :12 వెల :03/-


## డయేరియా అంశంపై

# సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి, ఫిబ్రవరి 24:**



శ్రీకాకుళంలో కలకలం సృష్టిస్తున్న డయేరియా అంశంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ విషయంపై జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. డయేరియా బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. మంగళవారం ఈ ఘటనపై వేర్వేరుగా రెండుసార్లు జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో అందుతున్న వైద్యంపై ఆరా తీశారు.శ్రీకాకుళం నగరంలో రోడ్డు మరమ్మతుల పనుల కారణంగా డయేరియా వ్యాపించిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఘటనలో మొత్తం 65 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని చెప్పారు. చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, ప్రస్తుతం వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# మారిన కేరళ రాష్ట్రం పేరు



**న్యూఢిల్లీ :** కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేబినెట్ ఆమోదించినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మంగళవారం తెలిపారు. ఏప్రిల్–మే నెలలో కేరళ ఎన్నికలు జరగడానికి ముందు ఈ పరిణామం చోటు చేసుకుంది. 2024, జూన్ 24న కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా రాష్ట్రాన్ని కేరళంగా పేరు మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. మొదటి తీర్మానాన్ని సమీక్షించిన హోంశాఖ కొన్ని సాంకేతక మార్పులను సూచించినందున కేరళ అసెంబ్లీ రెండవసారి తీర్మానాన్ని ఆమోదించింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం దక్షిణాది రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని డిమాండ్ చేస్తూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీర్మానాన్ని ప్రవేశపెడుతూ..మలయాళంలో రాష్ట్రాన్ని కేరళం అని పిలుస్తారని, స్వాతంత్ర్య పోరాట సమయం నుండి మలయాళం మాట్లాడే కమ్యూనిటీల కోసం ఐక్య కేరళను ఏర్పాటుచేయాలనే డిమాండ్ బలంగా వినిపించిందని అన్నారు.

# నెదర్లాండ్ ప్రధానిగా రాబ్‌జెట్టెన్



నెదర్లాండ్ ప్రధానిగా రాబ్ జెట్టెన్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. డచ్ రాజకీయాల్లో అతి పిన్న వయస్కుడైన ప్రధానిగా జెట్టెన్ చరిత్ర సృష్టించారు. హౌస్‌టెన్ బాష్ ప్యాలెస్‌లో మంగళవారం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. శరణార్థుల విధానంపై తీవ్ర విమర్శలు ఎదురవడంతో డిక్ స్కూఫ్ నేతృత్వంలోని అతిమితవాద ప్రభుత్వం 11 నెలల క్రితం కుప్పకూలిన సంగతి తెలిసిందే. అనంతరం గతేడాది అక్టోబర్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో డెమోక్రాట్స్ (ప్రొగ్రెసివ్ లిబరల్స్ (డి66))కి చెందిన రాబ్ జెట్టెన్ అనూహ్య విజయం సాధించారు. యూరోపియన్ సహకారం మరియు ప్రగతి శీల ప్రణాళికలతో జెట్టెన్ అతిమితవాద నేత గీర్ట్ వైల్డర్స్‌ను ఓడించి అధికారంలోకి వచ్చారు. ప్రొగ్రెసివ్ లిబరల్స్ (డి66), లిబరల్ కన్జర్వేటివ్ (వివిడి), క్రిస్టియన్ డెమోక్రాట్స్ (సిడిఎ) కూటమి మద్దతుతో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. డచ్ రాజకీయాల్లో తీవ్రమైన అనిశ్చితుల మధ్య జెట్టెన్ విజయం సాధించడం గమనార్హం. కొత్త నగరాలు, పట్టణాల నిర్మాణంతో దేశంలో తీవ్రమైన గృహ కొరతను పరిష్కరించనున్నట్లు జెట్టెన్ ప్రకటించారు. మానవీయ వలస విధానాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. అయితే 155 మంది సభ్యులు గల పార్లమెంటులో ఈ కూటమికి 66 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఫలితంగా, చట్టాల కోసం ప్రతిపక్షాల మద్దతు కూడగట్టడం జెట్టెన్‌కు సవాలుగా మారనుంది.

# ఎఐ ఎఫెక్ట్ ట్రేడ్ మార్కెట్లు భారీ నష్టం



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అంతర్జాతీయ పరిణామాలు ప్రతికూలంగా ఉండటం, కొత్త ఎఐ సాధనాలపై ఉద్భవించిన ఆందోళనలు ఐటీ రంగంలో అమ్మకాలకు దారితీశాయి. దీంతో ప్రధాన సూచీలు భారీగా పడిపోయాయి. ఈరోజు మధ్యాహ్నం 12.25 గంటల సమయంలో 1,018.62 పాయింట్లు పడిపోయి 82,276.04 వద్ద కొనసాగుతుండగా, నిఫ్టీ 50 290.55 పాయింట్లు కోల్పోయి 25,422.45 వద్ద ట్రేడవుతోంది. రూపాయి విలువ కూడా బలహీనమై డాలర్‌తో పోలిస్తే 90.96కి చేరింది.సెన్సెక్స్ సూచీలోని ఐటీ కంపెనీలైన ప్రధానంగా నష్టాల్లో ఉన్నాయి. అయితే షేర్లు లాభాల్లో కదులుతున్నాయి. సాఫ్ట్‌వేర్ ఆధునికీకరణ ఖర్చులను తగ్గించగలమని ఎఐ టూల్ 'క్లాడ్' గురించి ప్రకటించడంతో ఐటీ రంగంలో ఆందోళనలు పెరిగాయి. ఇది భారత ఐటీ సేవల కంపెనీల భవిష్యత్ ఆదాయాలపై ప్రభావం చూపవచ్చన్న భయంతో పెట్టుబడిదారులు అమ్మకాల బాట పట్టారు.అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల అంశంపై చేసిన హెచ్చరికలతో గ్లోబల్ మార్కెట్లలో అనిశ్చితి నెలకొంది. దాంతో అమెరికా మార్కెట్లు బలహీనంగా ముగియగా, ఆసియా మార్కెట్లలో కూడా ఒత్తిడి కనిపిస్తోంది. పడిపోవడం గమనార్హం. ఉపయోగించే కోబాల్ ప్రోగ్రామింగ్ భాషను వేగంగా ఆధునికీకరించవచ్చన్న ప్రచారం దీనికి కారణమైంది. 26 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా భారీ నష్టం చవిచూసిన ఐబీఎం మార్కెట్ విలువలో దాదాపు 40 బిలియన్ డాలర్లు ఆవిరయ్యాయి.

## డీకే శివకుమార్‌ను ఆహ్వానించిన

# భట్టి విక్రమార్క

- బెంగళూరులో మర్యాదపూర్వక భేటీ
- కుమారుడి వివాహానికి ఆహ్వానం
- హైదరాబాద్‌లో వచ్చే నెల 5న వేడుక



బెంగళూరు / హైదరాబాద్, ఫిబ్రవరి 24

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈరోజు బెంగళూరులో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇరువురు నాయకులు పరస్పరాభివాదాలు మార్చుకుని ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. వచ్చే నెల 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క కోరారు. ఈ సందర్భంగా వివాహ ఆహ్వాన పత్రికను డీకే శివకుమార్‌కు అందజేశారు. ఇది స్నేహపూర్వక భేటీగా జరిగినట్లు సమాచారం. వివాహ వేడుకకు తప్పకుండా హాజరవుతానని డీకే శివకుమార్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇరువురు నాయకుల మధ్య సౌహార్ద వాతావరణంలో సమావేశం ముగిసింది. హైదరాబాద్‌లో జరగనున్న ఈ వివాహ వేడుకకు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం. భట్టి విక్రమార్క కుటుంబంలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది.

# ఇంటర్, 'పది' పరీక్షల ఏర్పాట్లు పూర్తి




నేటి నుంచి ఇంటర్మీడియట్, వచ్చే నెల 14 నుం చి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీ క్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ తెలి పారు. వీసీలో పాల్గొన్న కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌జీ పాటిల్. విద్య, ఇతర శాఖల అధికారులతో సమీక్షించిన కలెక్టర్ బదావత్ సంతోష్.ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యం త్రాంగం అన్నివిధాలుగా సిద్ధంగా ఉన్నట్లు కలె క్టర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావుకు తెలిపారు. మంగళవారం సీఎస్ హైదరాబాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జి ల్లాల కలెక్టర్లతో టెన్త్, ఇంటర్ పరీక్షలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వీడియో సమావేశ మందిరం నుంచి అదన పుకలెక్టర్లు పి.అమరేం దర్, దేవసహాయం, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్‌సిం గ్‌జీ పాటిల్, సంబంధిత శాఖల అధికారు లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

# ఈదురుగాలుల బీభత్సం –లక్షల నష్టం

- మండలంలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి.
- సాలూరులో నేలవాలిన మొక్కజొన్న
- ధ్వంసమైన అరటి, మొక్కజొన్న
- లబోదిబోమంటున్న రైతులు



సాలూరు రూరల్, ఫిబ్రవరి 24

మండలంలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. సోమవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో మామిడిపల్లి, కందులపథం, అన్నంరాజువలస, మరిపిల్లి తదితర గ్రామాల్లో 62 ఎకరాల్లో అరటి మొక్కలు నేలకూలాయి. అదే విధంగా మామిడిపల్లి, మరిపిల్లి, కందులపథం, కురుకూటి, కొత్తవలస, ఖరాసవలస తదితర గ్రామాల్లో 60 ఎకరాలకు పైగా మొక్కజొన్న పంట ధ్వంసంమైంది. అరటి పంటకు దాదాపు రూ.12 లక్షల నష్టం వాటిల్లింది. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. సాలూరు ఏవో కె.శిరీష, హెచ్‌వో ప్రత్యూష మంగళవారం ఆయా గ్రామాల్లో పర్యటించి పంట నష్టం అంచనా వేశారు.

# రాజమండ్రి కల్తీ పాల ఘటన–నిందితుడికి 14 రోజుల రిమాండ్



రాజమండ్రి, ఫిబ్రవరి 24:

కల్తీ పాల కేసులో నిందితుడు అడ్డాల గణేష్‌ను త్రీ టౌన్ పోలీసులు మంగళవారం కోర్టులో హాజరు పరిచారు. కోరుకొండ మండలం నరసాపురంలోని వరలక్ష్మి మిల్క్ డెయిరీలో సేకరించిన ఆధారాలతో సహా గణేష్‌ని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. మేజిస్ట్రేట్ నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారు. పోలీసులు గణేష్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

# అడ్డగించి దాడి..బైక్, ఫోన్‌తో పరారీ: దారిదోపిడీ దొంగ అరెస్ట్!

-కేసును ఛేదించిన కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు

-నిందితుడి నుంచి బైక్, స్మార్ట్ ఫోన్ స్వాధీనం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాత్రి వేళ ఒంటరిగా వెళ్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని దారిదోపిడీకి పాల్పడుతున్న ఓ కేటుగాడిని కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు అత్యంత చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు నాలుగవ పట్టణ సీఐ విక్రమసింహ మంగళవారం మీడియాకు వెల్లడించారు. అసలేం జరిగిందంటే..? గడ్డ స్ట్రీట్ ప్రాంతానికి చెందిన షేక్ ఖలీల్ బాషా సంపత్ నగర్‌లో కార్పెంటర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 7వ తేదీ రాత్రి పని ముగించుకొని తన హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ బైక్ (6496) పై ఐరా హాస్పిటల్ మీదుగా పాత ఈద్గా వైపు వెళ్తున్నారు. ఆ సమయంలో నిర్మానుష్య ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి ఒకరు ఖలీల్ బాషాను అడ్డగించాడు. డబ్బులు ఇవ్వాలని బెదిరించగా, బాధితుడు నిరాకరించడంతో నిందితుడు ఒక్కసారిగా దాడికి దిగాడు. బాధితుడిని కొట్టి, తీవ్రంగా భయపెట్టి అతని వద్దనున్న రియల్‌మీ స్మార్ట్ ఫోన్‌తో పాటు మోటార్ సైకిల్‌ను లాక్కొని అక్కడి నుండి పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఫోర్త్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల వేట.. దొరికిన నిందితుడు ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం కోడుమూరు రోడ్డులోని రిలయన్స్ మార్ట్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితుడు బంగారుపేటకు చెందిన గిడ్డయ్య అని, ఖలీల్ బాషాపై దాడి చేసి బైక్, ఫోన్ ఎత్తుకెళ్లింది తానేనని ఒప్పుకున్నాడు. స్వాధీనం చేసుకున్న సొత్తు: ఒక హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ ఒక రియల్‌మీ స్మార్ట్ ఫోన్ నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. అతి తక్కువ సమయంలో నిందితుడిని పట్టుకున్న పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.?

# అంతర్జాతీయ చెస్ పోటీలలో బాలకాడమీ సిల్వర్ ఓక్స్ హైస్కూల్ విద్యార్థులు





పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాలలో నిర్వహించిన అంతర్జాతీయ చెస్ పోటీలలో బాల అకాడమీ సిల్వర్ ఓక్స్ హై స్కూల్ విద్యార్థులు 5వ తరగతి డి. నాజియా మరియు 4వ తరగతి జీవన్ కృష్ణ విజేతలుగా నిలిచి పాఠశాలకు గర్వకారణమయ్యారు. విద్యార్థుల ఈ అద్భుత విజయానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, విద్యార్థులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్న డైరెక్టర్ రవీంద్రనాథ్ కి మరియు కరస్పాండెంట్ మాధవి లత కి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నూతన టూ వీలర్ బైక్ యూనియన్

ఫోటో రైట్ అప్03: నూతనంగా ఏర్పడిన బైక్ యూనియన్



పల్లెవెలుగు-కోసిగి. మండలంలో పనిచేస్తున్న టు వీలర్ బైక్ మెకానిక్ లు మంగళవారం కొత్త యూనియన్ గా ఏర్పాటు చేసుకున్నారు. ఈ యూనియన్లో మొత్తం 50 మంది ఉన్నట్లు తెలిపారు. బైక్ యూనియన్ ప్రెసిడెంట్ గా జేరుబండి.శ్రీనివాసులు , వైస్ ప్రెసిడెంట్ గా ఈ. వీరేష్ , సెక్రటరీగా కే.బషీర్ , జాయింట్ సెక్రటరీగా కే.మహేష్ , ట్రెజరీగా యు.నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన బైక్ మెకానిక్ లు ఎస్సై రమేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు.

# ఎస్ వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జనగణ శిక్షణ కార్యక్రమం







జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్టలో ఉన్న ఎస్ వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించిన జనగణన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా అధికారులకు మార్గనిర్దేశనం చేశారు. దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన గణాంకాలు బలమైన పునాది అని ఆమె పేర్కొన్నారు. సమగ్రంగా, ఖచ్చితంగా, పారదర్శకంగా సమాచారం సేకరించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు స్పష్టమైన దిశా నిర్దేశం లభిస్తుందని వివరించారు. జనగణన ప్రక్రియలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఇంటింటి సమాచారం నిర్దిష్ట మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. సేకరించిన గణాంకాల ఆధారంగానే విద్య, వైద్యం, ఉపాధి, గృహనిర్మాణం, మౌలిక వసతుల ప్రణాళికలు రూపుదిద్దుకుంటాయని తెలిపారు. అందువల్ల గణనలో ఎటువంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ & చీఫ్ ప్రిన్సిపల్ సెన్సెస్ ఆఫీసర్ డా. జగన్నాథ్ మజ్జి, డిప్యూటీ డైరెక్టర్ & డిప్యూటీ చీఫ్ ప్రిన్సిపల్ సెన్సెస్ ఆఫీసర్ దిబ్బకర్ బరిహ, జిల్లా ఇన్చార్జి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ జి. విష్ణుమాధురి, డైరెక్టరేట్ శిక్షకులు మోహన్ రమణ, అమిత్ సింగ్, దీపక్ భరద్వాజ్, డిఆర్ఓ రామునాయక్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు, అన్ని మండలాల తహాశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకులు. తుగ్గలి మాజీ మండలాధ్యక్షుడు ఎస్. వెంకటేశ్వర్లు మృతికి నంద్యాలసిపిఐ జిల్లా సమితి సంతాపం

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

కర్నూలు జిల్లా సిపిఐ సీనియర్ నాయకులు తుగ్గలి మండల పరిషత్ మాజీ మా అధ్యక్షులు సీలేంద్ర.వెంకటేశ్వర్లు అనారోగ్య కారణాలవల్ల మృతి చెందడం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు. సిపిఐ నంద్యాల జిల్లా సమితి ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కే రామాంజనేయులు మాట్లాడుతూ.. కామ్రేడ్.ఎస్. వెంకటేశ్వర్లు. సిపిఐ కర్నూల్ జిల్లా పూర్వ కార్యదర్శి కామ్రేడ్. చదువుల రామయ్య గారి నాయకత్వంలో సిపిఐ లో చేరి తుగ్గలి మండలంలోని బొంది మడుగుల గ్రామం తో పాటుచుట్టుపక్కల గ్రామాల్లో కరుడుగట్టిన ఫ్యూడలు భూస్వామ్య పెతందార్లకు వ్యతిరేకంగా గ్రామీణ పేద రైతులు అణగారిన వర్గాల ప్రజల స్వేచ్ఛ కోసం సిపిఐ చేసిన పోరాటంలో కీలకమైన పాత్ర పోషించడం జరిగిందని పలు సందర్భాల్లో ఫ్యూడల్ పెత్తందార్ల దౌర్జన్యాలను ఎదిరించి ప్రజల హక్కుల కోసం అనేక దాడులకు ఎదుర్కొని పోరాటాలు చేసిన నాయకుడని కొనియాడారు. కామ్రేడ్ శీలేంద్ర.వెంకటేశ్వర్లు బొందిమడుగుల గ్రామ సర్పంచ్ గా ఎంపిటిసి సభ్యుడిగా తుగ్గలి మండల ఎంపీపీగా వహిస్తూ గ్రామీణ రైతాంగానికి వ్యవసాయంలో అభివృద్ధి కోసం కృషి చేసే వారని రైతు సంఘం నాయకుడిగా రైతు ఉద్యమంలో పాల్గొంటూ అనారోగ్యానికి గురైన తన తృదిశాస వరకు పార్టీ పట్ల నిబద్ధత పనిచేసి చేశారని కామ్రేడ్ వెంకటేశ్వర్లు మృతి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి



తీరనిలోటని ఆయన మృతి పట్ల సిపిఐ నంద్యాల జిల్లా సమితి కార్యదర్శి ఎన్.రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శిఎస్. బాబా ఫక్రుద్దీన్ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులు కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు 36 మంది లబ్ధిదారులకు 23 లక్షల 25 వేల 962 రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 23 లక్షల రూపాయలకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు . కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా




ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు . నంద్యాల టౌన్ , నంద్యాల మండలం మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు . ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ లతో పాటు ఫిరోజ్ , ఫయాజ్ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ , గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , కౌన్సిలర్ నాగార్జున, బీసీ సాధికార సమితి కన్వీనర్ గోవింద్ నాయుడు, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర సురేష్ కుమార్ , షేక్ మున్న మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి



దోర్నాల మండల జనసమీకరణ పరిశీలకులు, ఏపీ సీడ్స్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి పిలుపు

పల్లె వెలుగు -డోన్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటనకు విచ్చేస్తున్న నేపథ్యంలో, దోర్నాల మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దోర్నాల మండల జనసమీకరణ పరిశీలకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. మార్కాపురం జిల్లా ఏర్పాటుతో ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి, జిల్లా ఏర్పాటు తర్వాత తొలిసారిగా మార్కాపురం వస్తున్నారని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా రూ.456 కోట్లతో చేపట్టనున్న ఫీడర్ కాలువ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని, అనంతరం మార్కాపురం పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తారని వివరించారు. దోర్నాల మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రజలు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కేటాయించిన వాహనాల్లో తగు జాగ్రత్తలు తీసుకుంటూ జనసమీకరణ చేసి, సభను గ్రాండ్



సక్సెస్ చేయాలని కోరారు. సమావేశం అనంతరం దోర్నాల సర్కిల్ ఏరియాలో ఇంటింటికీ తిరుగుతూ ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు షేక్ మబూ, ఈఎస్ఎస్ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు జెడి. లక్ష్మయ్య, జనసేన నాయకులు వెంకట మురళీ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు ఎరువా మల్లిఖార్జున రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టీ ఎన్టీ యు సి అధ్యక్షులు ఎదుర మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెంచయ్య మరియు ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, మాజీ దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శ్రీరామ సత్యనారాయణ గారికి పట్టు వస్త్రాలతో వేద ఆశీర్వచనం







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ (మాజీ దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ) శ్రీరామ సత్యనారాయణ ని కలిసి పట్టు వస్త్రాలతో వేద ఆశీర్వచనం అందించారు . ఆశీర్వచనం ఇచ్చిన ఆది శైవ అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురుమల్ల రాంబాబు, నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కొత్తూరు దేవస్థానం ప్రధాన అర్చకులు సుబ్బ నారాయణ శర్మ, మహానందీశ్వర దేవస్థానం ముఖ్య అర్చకులు వనిపెంట జనార్ధన శర్మ, యాగంటి దేవస్థానం ప్రధాన అర్చకులు మహేశ్వర శర్మ, పుటాలమ్మ దేవస్థానం అర్చకులు సుబ్బరాయ శర్మ, ఆంధ్ర ప్రదేశ్ అర్చక వెల్ఫేర్ బోర్డు మాజీ మెంబర్ గోవింద పల్లె వెంకటసుబ్బయ్య ఆశీర్వచన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పశువుల గాయాలకు వైద్యం





బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 24:

అగ్ని ప్రమాదంలో ప్రమాదానికి గురై గాయాలకు గురైన పశువులకు వైద్యాధికారులు సిబ్బంది వైద్య సేవలను అందించారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న చిన్న దేవలాపురం గ్రామంలో రెండు రోజుల క్రితం జరిగిన ఒక అగ్ని ప్రమాదంలో ఏడు పశువులు పూరి గుడిసెలోనే సజీవ దహనం అయిపోయాయి. ఈ సంఘటన అనంతరం తర్వాత మరో నాలుగు పశువులు కూడా చనిపోవడం జరిగింది. ఈ ప్రమాదంలో చాలా పశువులు కాలిన గాయాలతో మృత్యువాత నుండి తప్పించుకుని బయటపడ్డాయి. గాయాలకు గురైన పశువులకు వైద్యాధికారి అనూష, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సునీల్,ఆహా శివశంకర్ రెడ్డి, రమేష్ తదితరులు వైద్య సేవలను అందించారు. పశువులకు వైద్య సేవలు అందించేందుకు గాను మందులు లేకపోవడంతో, ఈ విషయంపై వెలుగోడు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు వెంటనే స్పందించారు. పశువులకు కావలసిన సెలైన్ బాటిల్లను, సిరపులను మాత్రలను వెలుగోడు, మోత్కూరు పశు వైద్య కేంద్రాల నుండి తెప్పించి చిన్నదేవలాపురం గ్రామానికి పంపించారు. మందులను సకాలంలో ఇక్కడికి పంపించిన ఎడిఏ వెంకటేశ్వర్లుకు, వైద్య సేవలు అందించిన పశువైద్య సిబ్బందికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలియజేసింది. చాలా పశువులు మృత్యువాతకు గురి కావడంతో తమ జీవనోపాధికి ఆటంకం ఏర్పడిందని ఈ విషయంలో ప్రభుత్వం తమను ఆదుకోవాలని పాడి రైతు మాబుసా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల కనీస వేతనం 26 వేలు ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తాం-సీఐటీయూ

మార్చి 2న చలో విజయవాడకు సిద్ధం కండి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యల పైన స్పందించాలని పరిష్కారం చేయాలని పరిష్కారం చేసేంతవరకు పోరాటం ఆగదని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అని ఏర్పడిన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఫిబ్రవరి 23, 24, 25 తేదీ లలో ప్రాజెక్టులలో నిరసనలు వెల్లువెత్తాయి .అనంతరం 26 27 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అప్పటికి స్పందించకుంటే మార్చి 2న జరిగే చలో విజయవాడ కార్యక్రమానికి అంగన్వాడీలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాబోయే కాలంలో కార్మికులందరికీ నష్టం కలిగించేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్టులను తీసుకువచ్చిందని వాటి ద్వారా కార్మికులకు కనీస వేతనాలు అందకుండా చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు . ఇప్పుడు ఇస్తున్న వేతనాలే అరకురగా ఇస్తుంటే బ్రతకలేక చావలేక కనీస వేతనాలు అమలు కోసం కార్మికులంగా పోరాటం చేస్తుంటే వాటికంటే తక్కువగా ఇచ్చేందుకు కేవలము రోజువారీగా 178 రూపాయలు ఇవ్వాలని మాత్రమే లేబర్ కోడ్ లు ఉన్నాయని, వీటి వలన పెట్టుబడుదారులకు, కార్పొరేట్ సంస్థలకు, పరిశ్రమల యాజమానులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. కార్మికుల జీవితాలతో చెలగాటమాడే దుర్మార్గమైనటువంటి లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేయడం కోసం చావో రేవో తెల్చుకోవాల్సిన సమయం ముందుందని వాటికి సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అన్నారు. ముందుగా బిఎస్ఎన్ఎల్ కార్యాలయం పక్కన రిలే నిరాహార దీక్షలు సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు తోట. మద్దులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డి లక్ష్మణ్, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కే మహమ్మద్ గౌస్,పి వెంకట లింగం, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి సునీత, జిల్లా నాయకురాలు డి నిర్మల వసంత,నాగరాణి,వసంత,లలితమ్మ వీరితోపాటు మరో 250 మంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అర్బన్ ప్రాజెక్ట్ కార్యదర్శి సునీత కార్యక్రమానికి అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000/-లు ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న 1810 మినీవర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి మెయిన్సెంటర్లుగా మార్చాలని,గ్రాట్యూటి అమలుకు గైడ్ లేన్స్ రూపొందించాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని,అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ తేదీ లేకుండా అందరికీ అమలు చేయాలని,హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చెయ్యాలని,పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,మే నెల అంతా వేసవి సెలవుల జీఓ వెంటనే ఇవ్వాలని,లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు క్వాంటిటి పెంచాలి. మెనూచార్జీలు పెంచాలని తెలిపారు. ఉచితంగా గ్యాస్ సరఫరా చెయ్యాలని,ప్రీ స్కూల్ బలోపేతం చేయాలి. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని,5 సంవవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలని, ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని, గత రెండు సంవత్సరాలుగా అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు తెలిపిన ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పట్ల స్పందించి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు లేదు ప్రమాదం వెంట స్కూలుకు ప్రయాణం

సరైన రహదారి లేక నడిచి వెళ్తున్న గిరిజన విద్యార్థులు

ప్రభుత్వ హామీలు కేవలం ప్రకటనలకే పరిమితం

ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి బి. అనిల్



జిల్లాలో డోలి మోతలు ఉండవని, ఎక్కడైనా అలాంటి ఘటనలు కనపడితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేసిన ప్రకటనలు పత్రికా ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి బి. అనిల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలో పలు గిరిశిఖర గ్రామాలను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపాం మండలం వలసబల్లేరు పంచాయితీ పరిధిలోని కొత్తగూడ గ్రామానికి ఇప్పటికీ సరైన రహదారి సదుపాయం లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామం నుంచి వలసబల్లేరు సచివాలయం వరకు సుమారు 2 కిలోమీటర్ల దూరం బిటి రోడ్డు లేకపోవడంతో ప్రజలు నడిచి ప్రయాణించాల్సిన పేర వర్షాలు పడినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని, చెక్‌డ్యామ్ దాటి, అడవి మార్గాల్లో ప్రయాణించడం ప్రాణాపాయంగా మారుతుందని తెలిపారు.

# పల్లె వాసి రైతు రత్నబాబుకువైసిపి పార్టీ లో రాష్ట్ర స్థాయి గుర్తింపు





దొర్నిపాడు ఫిబ్రవరి 24 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలోని భాగ్యనగరం గ్రామానికి చెందిన పల్లెవాసి రైతు వీరగంధం రత్నబాబు తెలుగు పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పని చేసిన తగినగుర్తింపులేదు దీంతో రత్నబాబు గుర్తింపు లేని పార్టీలో ఉండడం కన్నా పార్టీ మారడం మేలుఅనుకుని నంద్యాల మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు పార్టీలో చేరిన కొద్ది రోజులకే రత్నబాబు సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా రాష్ట్ర రైతు విభాగం సహాయ కార్యదర్శిగా నియమితులయ్యారు రైతు కుటుంబంలో పుట్టిన రత్నబాబు రైతుల కష్టనష్టాలలో పాలు పంచుకుంటూ వారి కష్టాలను కళ్లారా చూసి వారికి మేలుచేయాలనేసంకల్పంతో ఇటు వ్యవసాయం చేస్తూ అటు సీడు విత్తనాలను రైతులకు ఇచ్చిసీడు కంపెనీలతో పోటీపడి గుర్తింపు పొందారు, రైతుల కష్టనష్టాలను తెలుసుకున్న రత్నబాబుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతు విభాగం సెక్రెటరీ పదవి ఇచ్చి ఆయనకు గుర్తింపు ఇచ్చారు, రత్నబాబు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిఆదేశాల మేరకు నంద్యాల మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ల సహకారంతో పదవి వచ్చిందని రత్నబాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం,కు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి వారి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తానన్నారు, పార్టీ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# సిలిండర్లు బ్లాక్ లో విక్రయిస్తే చర్యలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 24:

ప్రభుత్వం గృహ అవసరాల కోసం వినియోగదారులకు సబ్సిడీ రూపంలో అందించే గ్యాస్ సిలిండర్లు వాణిజ్య వ్యాపారస్తులకు విక్రయిస్తే సంబంధిత గ్యాస్ ఏజెన్సీ లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జ్యోతి రవిబాబు హెచ్చరించారు. బండి ఆత్మకూరులో ఆకస్మికంగా నిర్వహించిన తనిఖీలలో గృహ అవసరాలకు వినియోగించే హెచ్పి గ్యాస్ సిలిండర్లు కనిపించడంతో ఏజెన్సీలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బండి ఆత్మకూరు బస్టాండ్ ఆవరణంలో పలు హోటలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటళ్ల లో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లు కనిపించడంతో హోటల్ యజమానులను తీవ్రంగా హెచ్చరించారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లు బ్లాక్ లో కానీ అధిక రేట్లకు వాణిజ్య వ్యాపారస్తులకు అమ్మినట్లు తమ దృష్టికి వస్తే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వినియోగదారులు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వినియోగించాలని సూచించారు.19 కేజీల బరువు గల వాణిజ్య సిలిండర్లు మాత్రమే వినియోగించాలని పేర్కొన్నారు. ఆయన వెంట డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు , బండి ఆత్మకూరు విఆర్వోలు నాగార్జున, రవీంద్ర తదితరులు ఉన్నారు.

# సమన్వయమే విజయాలకు సోపానం





మహానంది, పల్లె వెలుగు

సమన్వయమే విజయాలకు సోపానం అని జనసేన నాయకులు కాకర్ల శివయ్య పేర్కొన్నారు. మంగళవారం మహానంది దేవస్థానం ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డిలను వారి కార్యాలయాల్లోనూ అధికారులను మండల జనసేన నాయకుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... మహానంది పుణ్యక్షేత్రంలో జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది చక్కటి ప్రణాళికలతో ముందుకు నడువడంతో సాధ్యపడిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మహేశ్వరయ్య, చక్రపాణి, మురళీ, ప్రసాద్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## శాసన వ్యవస్థ ఆటవిడుపులో ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి

పల్లె వెలుగు -డోన్



విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం వేదికగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ ఆటవిడుపు కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ క్రీడా వేడుకలో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి పాల్గొని సందడి చేశారు. క్రీడలతో స్నేహపూర్వక వాతావరణం. ప్రజాప్రతినిధుల మధ్య పరస్పర సౌహార్దాన్ని పెంపొందించడం, రాజకీయాలకు అతీతంగా స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కోట్ల ఇతర శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి వివిధ క్రీడా పోటీలలో చురుగ్గా పాల్గొన్నారు. తనదైన శైలిలో క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అందరిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సేవలో, రాజకీయ ఒత్తిళ్లలో ఉండే ప్రజాప్రతినిధులకు ఇలాంటి ఆటవిడుపు కార్యక్రమాలు మానసిక ప్రశాంతతను ఇస్తాయని పేర్కొన్నారు. శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సభలో చర్చలు, వాదోపవాదాలు ఎలా ఉన్నా, బయట అందరూ ఐక్యంగా ఉంటూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించుకోవడానికి ఇవి తోడ్పడతాయని తెలిపారు. శాసన వ్యవస్థలో సఖ్యతను చాటడానికి ఇదొక మంచి వేదిక అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు అసెంబ్లీ అధికారులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

## పన్ను వసూలు ప్రత్యేక డ్రైవ్‌కు డీడీఓ ప్రత్యక్ష పర్యవేక్షణ

పోరుమామిళ్ల ఫిబ్రవరి 24 ( పల్లె వెలుగు)



పోరుమామిళ్ల మండలంలోని పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీల్లో చేపట్టనున్న పన్ను వసూలు ప్రత్యేక డ్రైవ్‌ను బద్వేల్ డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి వెంకట శేషయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీల్లో ప్రస్తుతం పన్ను వసూలు 50 శాతం కంటే తక్కువగా ఉందని పేర్కొన్నారు. వసూలును మెరుగుపరిచేందుకు బుధవారం నుంచి శుక్రవారం వరకు మండలంలోని అన్ని పంచాయతీల అభివృద్ధి అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌ను ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తామని చెప్పారు. పంచాయతీ వాసులు తమ పన్ను బకాయిలను వెంటనే చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఆస్తి పన్నును ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని, నగదు చెల్లింపులు స్వీకరించబోమని స్పష్టం చేశారు. ఈ పన్ను వసూలు డ్రైవ్‌ను ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రావుల సైతం పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## ఉద్యోగి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

మహానంది, పల్లె వెలుగు





మహానంది దేవస్థానంలో సిహెచ్ లక్ష్మయ్య రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో బాధపడుతూ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మంగళవారం ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దేవస్థానం తరుపున అంత్యక్రియలకు రూ.25 వేల చెక్కును మృతుని భార్యకు అందజేశారు. ఈవో మాట్లాడుతూ.. మహానంది దేవస్థానంలో పనిచేస్తున్న లక్ష్మయ్య అనారోగ్యంతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంఠ రాజు, సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## జేమ్స్ ఆనందరావు మృతి జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటు

**ఘనంగా నివాళులర్పించిన 'యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం'**
**సమాజ అభివృద్ధికి ఆయన కలం నిరంతరం కృషి చేసింది: సంతాప సభలో వక్తలు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

సీనియర్ జర్నలిస్ట్, నిత్యభాను మరియు స్వచ్ ప్రభ పత్రికల ఎడిటర్ ఎస్. జేమ్స్ ఆనందరావు మృతి జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీపంలోని సమాచార శాఖ భవన్ ప్రాంగణంలో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జర్నలిస్ట్ నాయకులు ఘన నివాళులర్పించారు. నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ ఈ కార్యక్రమంలో ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్ మాట్లాడుతూ, జేమ్స్ ఆనందరావు తన వృత్తి పట్ల ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరించేవారని కొనియాడారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన కలం వదిలిన స్ఫూర్తి సమాజ అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడుతూనే ఉంటుందని పేర్కొన్నారు. తోటి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కల్లూరు మండలంలో ఆయన చేసిన పోరాటాలు, నాయకత్వం చిరస్మరణీయమని గుర్తు చేసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటాం..యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గిలిగిత్త విజయ్ కుమార్, యు. రాజశేఖర్ మాట్లాడుతూ, జేమ్స్ ఆనందరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని అన్నారు. ఆయన కుటుంబానికి యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరంతో పాటు కర్నూలు జర్నలిస్ట్ సమాజం మొత్తం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. పాల్గొన్న ప్రతినిధులు: ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు



వి. విజయ్ కుమార్, నగర కమిటీ అధ్యక్షులు పి. నాగేంద్రుడు, బిఆర్ కె న్యూస్ ప్రతినిధి బసవరాజు, ఆంధ్రప్రభ ప్రతినిధి సాయికుమార్ నాయుడు, నాయకులు మల్లికార్జున, దామోదరం సంజీవయ్య, మధు, కిషోర్ రెడ్డి, శేఖర్, లక్ష్మీనారాయణ, నజీర్ బషా, సురేష్, హుసేన్ మరియు జిల్లాలోని పలువురు జర్నలిస్టులు, కెమెరామెన్లు పాల్గొని నివాళులర్పించారు.

## దొంగతనం విషయం ఆలస్యంగా వెలుగులోకి

**ఫోటో రైట్ అప్01: కోసిగి సబ్ స్టేషన్**
**ఫోటో రైట్ అప్02: బైక్ పై సామాగ్రితరలిస్తున్న ఆపరేటర్**

పల్లె వెలుగు





కోసిగి. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో ఐదు లక్షల విలువ చేసే సామాగ్రి దొంగతనమైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.అయితే ఈ విషయం ఆలస్యంగా విలువలోకి రావడంతో విద్యుత్ అధికారులతో పాటు గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. ఇదే సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న జి. ప్రసాద్ ఆపరేటర్ దొంగతనం చేసినట్లు తెలిసింది. ఇంటి దొంగని ఈశ్వరుడైన పట్టలేడన్న సామెతను నిజం చేశాడు.ఈ ప్రబుద్ధుడు.33/11ౕకెవి సబ్ స్టేషన్ ఆపరేటర్ విధులు నిర్వహిస్తున్నా ఈ ఆపరేటర్ కొంతమంది విద్యుత్ శాఖలో పనిచేసే పై అధికారులు సైతం అండ ఉన్నట్లు పుకార్లు వినబడుతున్నాయి.అక్టోబర్ , నవంబర్ , డిసెంబర్ , జనవరి నెలల వరకు ఈ నాలుగు నెలల్లో సబ్ స్టేషన్ లో విద్యుత్ సామాగ్రి దొంగతనం అయినట్లు సమాచారం. ఈ దొంగతనంలో టార్చ్ లైట్ , కాపర్ బ్లేడ్స్ , బుషింగ్ రాడ్స్ , ఎం సి బి లు, కండక్టర్స్ , కేబుల్, తదితర సామాగ్రి దొంగతనమైనట్లు సమాచారం.. చూడాలి మరి ఈ దొంగతనం అయినా సామాగ్రి ని ఎంతవరకు రికవరీ చేస్తారో , ఆ ఉద్యోగిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటారా లేదా అని విషయాన్ని వేచి చూడాల్సిందే...ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈ వీరేష్ ను వివరణ కోరగా... దొంగతనం అయిన మాట వాస్తవమేనని... అయితే ఈ దొంగతనంలో లక్షలు విలువచేసే సొమ్ము ఏమి పోలేదని.. ఇది విద్యుత్ సబ్ స్టేషన్ లో పనిచేసే సదరు ఉద్యోగి దొంగతనం చేసినట్లు తెలియడంతో కొంత ఇబ్బందికి గురయ్యామనన్నారు.అయితే ఈ విషయంపై ఆ ఉద్యోగి పై సదరు కాంట్రాక్టర్ అదేవిధంగా ఏడికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## జిల్లావ్యాప్తంగా స్కూల్లో మరియు కాలేజీలలో శక్తి టీం బృందాలు విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు










పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా వ్యాప్తంగా స్కూలు మరియు కాలేజీలలో మహిళా భద్రత, సైబర్ క్రైమ్, మరియు శక్తి యాప్ లపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల డిస్టిక్ శక్తి టీం బృందం, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది మరియు డిస్టిక్ ఈగల్ టీం సిబ్బందితో కలిసి పాణ్యం మండలం కొనిదేడు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గల విద్యార్థినిలకు శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి,సైబర్ క్రైమ్ నేరాలు, బాల్యవివాహాలు ,చైల్డ్ వెల్ఫేర్ ఉమెన్ వెల్ఫేర్ మొదలగు వాటి గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది మాట్లాడుతూ మహిళలపై జరిగే అఘాయిత్యాలు, మహిళల భద్రత గురించి మరియు వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి లైంగిక వేధింపుల గురించి వివరించి అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈగల్ టీం సిబ్బంది మాట్లాడుతూ చెడు అలవాట్లకు,మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని ఉన్నత చదువులు చదువుకొని మీ కుటుంబ సభ్యులకు గురువులకు మంచి పేరు తీసుకుని రావాలని పలు సూచనలు చేయడం జరిగింది.

## డా.బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ ఆర్చి నిర్మాణానికి చర్యలు







ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 24

ఎమ్మిగనూరు పట్టణం, కలుగొట్ల రోడ్, న్యూ యస్సీ కాలనీకి దళితుల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ పేరుతో (+టా వీ.నా.చీశీ:101/2017 ,పీూ &ఖణ ణవజు్ మేరకు) గతంలో మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించిన మేరకు ముఖ ద్వారం (ఆర్చి) నిర్మాణం చేపట్టుటకు మున్సిపల్ అధికారులను ఆదేశించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ఈ నెల 6న కలుగొట్ల గ్రామానికి వచ్చిన సందర్భంగా ఎమ్మిగనూరు టిడిపి నాయకుడు కదిరికోట ఆదెన్న హెచ్ సి ఎం నందు విన్నవించడం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ వారు స్పందించి తగు చర్యలు నిమిత్తం ముఖ ద్వార నిర్మాణానికి రూ. 5,50,000/- అంచనాలు వేసి కౌన్సిల్ ఆమోదం ద్వారా పనులు చేపడతామని హామీ ఇస్తూ. కదిరికోట ఆదెన్న కు మంగళవారం ఎండార్స్ మెంట్ ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ఆ కాపీని టిడిపి నాయకుడికి అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాత హరిజనవాడ, న్యూ ఎస్సీ కాలనీ, ఎరుకల వీధి, పై మాలగేరి ప్రాంతాలకు మహనీయులు పేర్లను పెట్టేలా చర్యలు తీసుకున్నందుకు కమిషనర్ కు కదిరికోట ఆదెన్న కృతజ్ఞతలు తెలిపారు.డా.బి.ఆర్.అంబేద్కర్ భవనం ఏర్పాటుకై చర్యలు దళితులకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.2కోట్లు నిధులు మంజూరు చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మిగనూరు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి విన్నవించడంతో.. సంబంధిత కర్నూలు జిల్లా, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, డైరెక్టర్,అమరావతి కు నివేదిక పంపినట్లు కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న తెలిపారు. సీఎం చంద్రబాబుకు సమర్పించిన వినతులు పై పరిష్కార దిశగా సంబంధిత అధికారులు అడుగులు వేయడం పట్ల దళిత,గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# న్యాయ మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాలతో వైయస్సార్ నగర్ టైలర్స్ కాలనీలో పనులు ప్రారంభించిన టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణం 38వ వార్డు వైఎస్ఆర్ నగర్ టైలర్స్ కాలనీలో సరైన రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు లేక ఉన్నవి వెలగక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు. విషయం తెలుసుకున్న 38వ వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు న్యాయ మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వారి కుమారులు ఎన్ ఎం డి ఫిరోజ్, ఎన్ఎండి ఫయాజ్ ఆదేశాలతో టైలర్స్ కాలనీని సందర్శించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూసి తెలుసుకుని వెంటనే జెసిబి తెప్పించి రోడ్డు మరమ్మత్తులు చేయించారు. అలాగే స్ట్రీట్ లైట్లు వెలగకపోవడంతో సంబంధిత అధికారులకు విషయం తెలిపి అధికారులు వచ్చే వరకు అక్కడే ఉండి స్ట్రీట్ లైట్ మరమ్మత్తులు చేపించారు. అలాగే కాలనీలో ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని కాలనీవాసులను కోరారు. ఈ సందర్భంగా టైలర్స్ కాలనీవాసులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా మేము పడుతున్న ఇబ్బందులను గమనించిన వార్డు ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు స్వయంగా కాలనీలో రోడ్డు మరమ్మత్తు పనులు స్ట్రీట్ లైట్స్ మరమ్మత్తు పనులు చేపించడంతో సంతోషం వ్యక్తం చేసి తాటికొండ బుగ్గ రాముడి కు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు వడ్డే నాగేంద్ర,హిమామ్ హుస్సేన్, కాలనీవాసులు శిరీష తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సమగ్ర చర్యలు

**ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రాలు - ట్రాఫిక్ కూడళ్లలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి.**

**వంద శాతం ఇన్‌లైన్ క్లోరినేషన్ అమలు చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**






రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరుగనున్న నేపథ్యంలో వేసవిలో నీటి ఎద్దడిని పకడ్బందీగా అధిగమించేలా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా నీటి మరియు పరిశుభ్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి, వాటిలో నిరంతర త్రాగునీటి సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో తాత్కాలిక త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులకు సూచించారు. అలాగే ప్రధాన ట్రాఫిక్ కూడళ్లలో, సిగ్నల్ ప్రాంతాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో కేవలం బ్లీచింగ్‌కే పరిమితం కాకుండా, వంద శాతం ఇన్‌లైన్ క్లోరినేషన్ అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇన్‌లైన్ క్లోరినేషన్ ద్వారా డయేరియా వంటి నీటిజన్య వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఎక్కడా త్రాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆళ్లగడ్డ, చాగలమర్రి, సంజామల, ఆత్మకూరు మండలాల్లో చేతిపంపుల మరమ్మత్తుల కోసం పంపిన ప్రతిపాదనలను త్వరితగతిన ఆమోదించి పనులు పూర్తి చేయాలన్నారు. వేసవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా వ్యవహరించి సమగ్ర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలి



**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా ఆదేశాలు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




జిల్లాలోని ప్రధాన ఆదాయ వనరులైన ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా తదితర శాఖలకు కేటాయించిన వార్షిక ఆదాయ లక్ష్యాలను వందశాతం సాధించడమే కాకుండా, అధిగమించే దిశగా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు ఎక్సైజ్, మైనింగ్, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ శాఖ మార్చి 31 నాటికి రూ.1,105 కోట్ల ఆదాయాన్ని సాధించే లక్ష్యాన్ని నిర్దేశించగా జనవరి 31 నాటికి 803 కోట్ల ఆదాయం ఆర్జించినప్పటికీ, మిగిలిన రూ.193 కోట్ల లక్ష్యాన్ని మార్చి నెలాఖరు వరకు సాధించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే మైనింగ్ శాఖ మార్చి చివరి నాటికి మొత్తం రూ.247 కోట్ల లక్ష్యం (మేజర్ మినరల్స్ కింద రూ.195 కోట్లు, మైనర్ మినరల్స్ కింద రూ.52 కోట్లు) నిర్దేశించగా ఇప్పటివరకు మేజర్ మినరల్స్ ద్వారా రూ.140.05 కోట్లు, మైనర్ మినరల్స్ ద్వారా రూ.70.31 కోట్లు కలిపి రూ.210.36 కోట్లు వసూలైనట్లు వెల్లడించారు. మిగిలిన రూ.36.64 కోట్ల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శాఖల సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ మైనింగ్ అధికారులను ఆదేశించారు. వాణిజ్య పన్నులు శాఖ ద్వారా ఫిబ్రవరి చివరి నాటికి రూ.677.02 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు రూ.531.59 కోట్లు వసూలైనట్లు తెలిపారు. మిగిలిన రూ.145.43 కోట్ల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ముఖ్యంగా జీఎస్టీ బకాయిల కింద ఉన్న రూ.80.44 కోట్లను బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి మార్చి చివరి నాటికి రూ.201 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు రూ.183 కోట్లు ఆర్జించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని నిర్దిష్ట కార్యాచరణతో సాధించాలని ఆదేశించారు. రవాణా శాఖ ద్వారా మార్చి నాటికి రూ.160.54 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు రూ.133.79 కోట్లు వసూలైనట్లు తెలిపారు. మిగిలిన రూ.26.75 కోట్ల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. లీగల్ మెట్రాలజీ శాఖ నుండి రూ.77 లక్షల లక్ష్యానికి గాను ఇప్పటికే రూ.76 లక్షలు వసూలైనట్లు తెలిపారు. లక్ష్యాన్ని పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే రెవెన్యూ ఆదాయంలో స్పష్టమైన వృద్ధి కనిపించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదాయ వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సద్గురు మహాత్మ గంజల్లి బడేసాహెబ్ తాత ఉరుసు మహోత్సవం






**జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్ మురహరి రెడ్డి,**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 24**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల మండలంలో గంజిల్లా గ్రామంలో సద్గురు మహాత్మ గంజిల్లా బడే సాహెబ్ తాత ఉరుసు మహోత్సవం లో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్ మురహరి రెడ్డి పార్టీ సద్గురు మహాత్మ గంజిల్లా బడేసాబ్ తాత దర్గాను దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ కుమార్,పరమేష్, చిరంజీవి,సూర్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు : పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 24 ( పల్లె వెలుగు)**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రమంగా నిర్వీర్యం చేస్తున్నాయని మాజీ పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి విమర్శించారు. 2006 ఫిబ్రవరి 2న కేంద్ర ప్రభుత్వం చట్టం ద్వారా ఈ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. గ్రామీణ కూలీలకు ఏడాదికి 100 రోజుల పని కల్పించడం, వలసలను అరికట్టడమే లక్ష్యంగా అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో ఈ పథకాన్ని ప్రారంభించారని చెప్పారు.గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులతో ఈ పథకం అమలయ్యేదని, ప్రస్తుతం కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భారం మోపుతోందని విమర్శించారు. దీనివల్ల రాష్ట్రాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. ముందుగా రాష్ట్రం తన వాటా విడుదల చేస్తేనే కేంద్రం నిధులు ఇస్తున్న పరిస్థితి వల్ల కూలీలకు సమయానికి పనులు దక్కడం లేదని తెలిపారు.ప్రస్తుతం కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి 95 వేల కోట్ల రూపాయలకే పరిమితం చేయడం వల్ల పాత బకాయిలు తీర్చడానికే సగం నిధులు సరిపోతున్నాయని, క్షేత్రస్థాయిలో 125 రోజుల పని దినాలు దక్కడం కష్టమవుతోందని విశ్లేషకులు కూడా చెబుతున్నారని పేర్కొన్నారు.గతంలో ఐదు కిలోమీటర్ల పరిధిలోనే పనులు కల్పించేవారని, ఇప్పుడు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎండాకాలంలో మజ్జిగ, టెంట్లు, పనిముట్లు అందించే పద్ధతి కూడా కనుమరుగైందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులకు కొత్త నియామకాలు లేకపోవడంతో అదనపు బాధ్యతలు వేస్తున్నారని, ఫోటోలు అప్‌లోడ్ చేసే నిబంధనలు కూలీలకు, మేటీలకు భారంగా మారాయని తెలిపారు.దేశంలో ఒకప్పుడు ఉపాధి హామీ పథకంలో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా నిలిచిందని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా బలహీన కుటుంబాలు ఉపాధి హామీపై ఆధారపడే పరిస్థితి తగ్గిపోయిందన్నారు.అదే సమయంలో ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తే రైతులు బాగుపడతారని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి సూచించారు. చెరువుల మరమ్మతులు, కాలువల శుభ్రత, పొలాల సరిహద్దుల పనులు, వర్షపు నీటి సంరక్షణ వంటి పనులను ఉపాధి హామీ ద్వారా చేయిస్తే రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. అలా చేస్తే కూలీలకు పని, రైతులకు సాగునీరు, గ్రామాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుత విధానాలు కొనసాగితే రాబోయే రోజుల్లో ఉపాధి హామీ పథకం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

# శ్రీ కోటేశ్వర మాత దేవర సందర్భంగా

**ఎన్టీఆర్ సుజన పథకం ద్వారా సురక్షిత త్రాగునీరు**

**ప్రతి ఇంటికి త్రాగునీరు ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ముఖ్యం**

**మండల అధ్యక్షులు కాసిం వలి**

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 24**



ఎమ్మిగనూరు నియోజకవర్గ నందవరం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో శ్రీ కోటేశ్వర మాత దేవర సందర్భంగా ఎమ్మిగనూరు నియోజవర్గం శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండలం అధ్యక్షులు ఖాసీం వలి సహకారంతో ఉచిత మంచి తాగునీరు ట్యాంకర్లతో సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సత్య రెడ్డి, బడేసావలి, రంజాన్, హనుమంతు కోదండరాముడు తదితరులు పాల్గొన్నారు.

# సంజీవ నగర్ కాలనిలో విదీ లైట్లు ఏర్పాటు

**బేతంచెర్ల పల్లెవెలుగు( ఫిబ్రవరి 24):--**



బేతంచెర్ల పట్టణంలోని సంజీవ నగర్ కాలనీలో వీధిలైట్లను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు నగర పంచాయతీ ఛైర్మన్ చలం రెడ్డికి విన్నవించారు. సమస్యను చైర్మన్ నగర పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సుమారు నెల నర్ర రోజుల తర్వాత మంగళవారం నగర పంచాయతీ అధికారులు వీధిలైట్లను ఏర్పాటు చేయడంతో. చిమ్మ చీకట్లు తొలగి వెలుగులు రావడంతో సంజీవనగర్ కాలనీవాసులు సంతోష వ్యక్తం చేస్తూ నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, కమిషనర్ హరిప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు.

# శక్తి యాప్. బాలికలకు సురక్ష

**చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలి**






**పాణ్యం ఫిబ్రవరి 24 పల్లె వెలుగు**

నంద్యాల జిల్లాలోని యువతులకు మహిళలకు శక్తి యాప్ సురక్షితమని, యువతకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది విద్యార్థులకు చైతన్యం కలిగించారు.
మంగళవారం పాణ్యం మండలంలోని కొణిదెడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శక్తి అవగాహన కల్పించారు. ఏ ఎస్ పి జావళి ఉత్తర్వుల మేరకు వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది మరియు డిస్టిక్ ఈగల్ టీం సిబ్బందితో కలిసి విద్యార్థులకు చైతన్యం కలిగించారు.విద్యార్థినిలకు శక్తి ఆప్ గురించి వివరంగా తెలిపా రు.శక్తి ఆప్ నంబర్ 7993485111 ను తెలిపి వాటి గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఈ సెల్ నీ సెల్లులో ఈ నెంబర ను నమోదు చేసుకుని శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.సైబర్ క్రైమ్ 1930 బాల్యవివాహాలు చైల్డ్ వెల్ఫేర్ 1098 ఉమెన్ వెల్ఫేర్ 181 మొదలగు వాటి గురించి వివరించరు. శక్తి టీమ్ల పనితీరును తెలిపి ప్రతి అమ్మాయి మొబైల్ నందు శక్తి యాప్ ఉండవలెనని శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానం తెల్పరు.వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది మహిళలపై జరిగే అత్యాచారాల గురించి వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను తెలిపి లైంగిక వేధింపుల గురించి వివరించి బాల్య వివాహాల గురించి తెలిపా రు.విద్యార్థులకు ఈగల్ టీం వాళ్లు చెడు అలవాట్లకు బానిస కావద్దని మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని చెప్పినారు శక్తి టీమ్ సిబ్బంది అక్కడ ఉన్న టీచర్లకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి అవేర్నెస్ ప్రోగ్రాం చేయించారు. కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు అధికారులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు గా మరియా దాస్ ఎన్నిక



**బేతంచెర్ల పల్లెవెలుగు (ఫిబ్రవరి 24)**

బేతంచెర్ల నంద్యాలలోని భగత్ సింగ్ గ్రంథాలయంలో గత ఆదివారం జరిగిన అభ్యుదయ రచయితల సంఘం సమావేశం లో నంద్యాల జిల్లా నూతన అరసం కమిటీని ఎన్నుకున్నట్లు అరసం ప్రధాన కార్యదర్శి మద్దిలేటి,ప్రముఖ స్థానిక నంద్యాల కోర్ట్ న్యాయవాది శంకరయ్య తెలిపారు. అధ్యక్షుడిగా బేతంచెర్ల గోరుమానకొండ మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ప్రిన్సిపల్ మర్యాదాస్ గారిని జిల్లా అరసం అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు ఉపాధ్యక్షుడిగా విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు కమలాకర్ ను ఎన్నుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా అరసం నూతన అధ్యక్షులు మర్యా దాస్ మాట్లాడుతూ మాతృభాషా ప్రాముఖ్యతను , తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాలని శ్రీశ్రీ ,వేమన, గురజాడ అప్పారావు, గుర్రం జాషువా వంటి గొప్ప గొప్ప కవులు రచయితల యొక్క దార్శనిక ఆలోచనలను భవిష్యత్ తరానికి అందించాలని మూఢ విశ్వాసాలపై ఆధారపడకుండా ఆధునిక ఆలోచనలతో భవిష్య భారత యువతను ప్రోత్సహించాలని దీనికోసం ఆలోచింపజేసే ఆధునిక కవిత్వం అనేకమంది నుంచి పుట్టుకు రావాలని తెలియజేశారు. కార్యక్రమం లో అరసం నాయకులు ప్రభాకర్ రెడ్డ, ప్రసాద్, శివశంకర్ ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

# డబ్బిస్తేనే పేమెంట్ -ఉపాధి కూలీ డబ్బు లేదు -పనీ లేదు

**(అనంతపురం) :(పల్లె వెలుగు):**



‘ కూలీ డబ్బులివ్వడం లేదు.. పనీ ఇవ్వడం లేదు ‘ డబ్బిస్తేనే పేమెంట్ చేస్తామని చెబుతున్నారంటూ ఉపాధి హామీ కార్మికులు వాపోతున్నారు. ఉపాధి పనుల కోసం వెళితే పేమెంట్ చేయాలని అడుగుతున్నారని, డబ్బులు ఇస్తేనే పేమెంట్ చేస్తామని ఉపాధి హామీ సిబ్బంది అడుగుతున్నారని కార్మికులు తెలిపారు. ఒక వారం పనికి వెళ్లి మరో వారంలో కంటి ఆపరేషన్ కి వెళితే గురువారం చేసిన పనికి డబ్బులు ఇవ్వలేదని ఓ కార్మికుడు కంటతడిపెట్టారు. పనిచేసిన దానికి తనకు డబ్బులు పెట్టలేదని గరుగు చింతల పల్లె గ్రామానికి చెందిన ఎస్ బుజ్జన్న ఆరోపించారు. గరుగు చింతలపల్లెలో నిర్వహించిన సామాజిక తనిఖీ లో భాగంగా మంగళవారం గ్రామసభ నిర్వహించగా కార్మికులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.14వ తేదీనే డిమాండ్ ఇచ్చినప్పటికీ ఇంతవరకు పనులు కల్పించలేదని కూలీలు ఆరోపించారు.

# ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసిదేవి ని కలిసిన ఆం.ప్ర స్టేట్ డైరెక్టర్ టి.అంజినయ్య

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 24**

కర్నూలు జిల్లా,ఎమ్మిగనూరు స్టానిక ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్ నందు షెడ్యూల్డు కులముల సేవా సహకార సంఘము ఎస్సీ లబ్ధిదారులకు ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కే ఎఫ్ డి సి, మరియు భూమి కొనుగోలు పథకము పథకముల ద్వారా లబ్దిపొందిన లబ్దిదారులకు వడ్డీ మాఫీ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సెంట్రల్ గవర్నమెంట్ ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కే ఎఫ్ డి సి, ల్యాండ్ పర్చేస్ స్కీము ద్వారా తీసుకున్న లబ్ధిదారులకు వడ్డీ లేకుండా వన్ టైమ్ సెటిల్మెంట్ ( ఓ టి ఎస్ ) పథకంపై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసిదేవి కీలక వివరాలను వెల్లడించారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు వడ్డీ భారం లేకుండా అసలు మాత్రమే చెల్లించే సువర్ణావకాశం లభిస్తుంది.31 ఆగస్టు 2025 నాటికి పేరుకుపోయిన మొత్తం వడ్డీని ప్రభుత్వం పూర్తిగా మాఫీ చేస్తోంది.ఋణగ్రస్తులు తమ రుణానికి సంబంధించిన కేవలం అసలు మొత్తాన్ని ఏప్రిల్ 2026 లోపు చెల్లించి రుణ విముక్తి పొందవచ్చు.గతంలో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించలేకపోయిన ఎస్సీ వర్గానికి చెందిన అభ్యర్థులు,ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఇబ్బందులు పడిన వారికి ఇది గొప్ప అవకాశం.పూర్తి వివరాలు మరియు చెల్లింపు ప్రక్రియ కోసం ఆయా జిల్లాల్లోని జిల్లా ఎస్సీ



కార్పొరేషన్ కార్యాలయాన్ని ( ఏ.పీ ఓ.బి.ఎం.ఎం.ఎస్) ద్వారా, లేదా ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ నందుసంప్రదించవలసి ఉంటుంది. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ద్వారా కర్నూలు జిల్లాలోని ఉన్న ఋణగ్రస్తులందరికీ అవగాహన పరిచి, లోన్లు రికవర్ ద్వారా తెలియజేయాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసిదేవి సెంట్రల్ గవర్నమెంట్,స్టేట్ గవర్నమెంట్ ఇచ్చిన లోన్స్ తీసుకున్న ఋణగ్రస్తులకు ఋణ బకాయిలను ప్రభుత్వం నుంచి వచ్చిన ఈ సదావకాశంను ఈ ఏప్రిల్ మాసం 2026 చివరి లోపల వడ్డీ లేకుండా వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా ఋణ విముక్తులు అవ్వాలని తమరి సంస్థ ద్వారా కూడా తెలియజేయాలని కోరారు. ఏప్రిల్ లేదా మే నెలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొత్త రుణాలు మంజూరు యాక్షన్ ప్లాన్ రెడీ అవుతున్నది. కొత్తవారికి అవకాశం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పుడు తీసుకున్న



రుణగ్రహితులందరూ అప్పు చెల్లిస్తే గాని కొత్త లోన్లు మంజూరు అవడంలో ఎక్కువ యూనిట్లు సాధించడానికి మనకు అవకాశం ఉంటుంది అని ఈడి తులసిదేవి గారు లబ్ధిదారులకు తెలియపరచడం జరిగింది.తదనంతరం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ డైరెక్టర్ టి.అంజినయ్య ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కి పూల బొకే, శాలువాతో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.తదనంతరం ఎస్సీ కార్పొరేషన్ స్థానిక బస్టాండ్ ఆవరణములో భవనాలను ఎస్సీ లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి వాళ్ళు సకాలంలో బాడుగలు చెల్లిస్తున్నారా లేదా వాళ్లు నిజమైన లబ్ధిదారులేనా అని వాటిని పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఏఈఓ విజయలక్ష్మి,కె.గంధర్వాచారి,డిక్కీ కోఆర్డినేటర్ దిలీపు,స్టానిక ఎంపీడీవో ఆఫీస్ ఎ.వో బంగారమ్మ,రాముడు, హ్యూమన్ రైట్స్ వాలంటీర్స్ ప్రాణేష్,పందికోన.ఈరన్న, పాల్గొన్నారు.

# బిసిల హక్కుల సాధనకు ఐక్యపోరాటమే శరణ్యం: కేఈ ప్రభాకర్

**వైభవంగా 'అఖిల భారత బిసి రిజర్వేషన్ల పోరాట సమితి' కార్యాలయ ప్రారంభోత్సవం**

**బిసి భవన్ నిర్మాణం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం..**

**వెనుకబడిన వర్గాలకు 'కేఈ' కుటుంబం ఎప్పుడూ అండ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కుల సాధన కోసం బిసిలంతా ఐక్యమత్యంతో ఉద్యమించాలని మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్, సాయి వసంత ప్లాజాలో ఏర్పాటు చేసిన 'అఖిల భారత బిసి రిజర్వేషన్ల పోరాట సమితి' నూతన కార్యాలయాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బిసిల ఆత్మీయ సమావేశంలో కేఈ ప్రభాకర్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. బిసిల పక్షపాతిగా కేఈ కుటుంబం ఈ సందర్భంగా కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ, కర్నూలు జిల్లా రాజకీయాల్లో తమ కుటుంబం మొదటి నుంచి బిసిలకు వెన్నెముకగా నిలుస్తోందని గుర్తుచేశారు. “బిసిల ఆత్మగౌరవ ప్రతీకగా కర్నూలు నగరంలో మహాత్మా జ్యోతిరావు పూలే బిసి భవన్ను పోరాడి సాధించుకున్నాం. నిధుల సమస్య లేకుండా త్వరలోనే పెండింగ్





పనులన్నీ పూర్తి చేయించి, బిసి వర్గాలకు ఆ భవనాన్ని అంకితం చేస్తాం. బిసిలకు ఏ కష్టం వచ్చినా ముందుండి కాపాడుకుంటాం“ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందు కీలక డిమాండ్లు..సమితి జాతీయ అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కేపీ అభిరామ్, రాష్ట్ర అధ్యక్షులు బత్తుల లక్ష్మీకాంతయ్య మాట్లాడుతూ పలు సంచలన డిమాండ్లను తెరపైకి తెచ్చారు: బడ్జెట్ కేటాయింపు: ప్రతి బిసి కార్పొరేషన్కు కనీసం రూ.500 కోట్ల నిధులు కేటాయించి వెనుకబడిన కులాలను ఆదుకోవాలి. మంత్రిత్వ శాఖ: కేంద్రంలో ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడంతో పాటు, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి. కులగణన: జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలంటే వెంటనే కులగణన చేపట్టి లెక్కలు తేల్చాలి. వర్గీకరణ: అత్యంత వెనుకబడిన కులాలను వారి జీవన ప్రమాణాల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ జాబితాల్లో చేర్చి న్యాయం చేయాలి. తరలివచ్చిన బిసి అగ్రనాయకత్వం సమితి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు చంద్రకళా భాయ్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిసి నాయకులు ఇండియన్ బ్యాంక్ నాగరాజ్, ఈ. తిరుపతయ్య, చల్లా వెంకటేష్, మునీర్, నిర్మలమ్మ, చంద్రికమ్మ, మాధవమ్మ, బత్తుల ఎల్ల శివుడు, ఆంజనేయులు గౌడ్, వరప్రసాదరావు, శేషఫణి, ధనుంజయ ఆచారి, అయ్యన్న యాదవ్, రవికుమార్, సోమన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు, బిసి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేశారు.

# జిల్లా కోసం ఎమ్మెల్యే ఆమరణ నిరాహార దీక్ష ఇంకెప్పుడు



**అసెంబ్లీలో మాట్లాడి ఏమి సాధించావ్.**

**మాట్లాడకుండానే ఆదోని కోసం అన్ని సాధించాం.**

**జిల్లాను కూటమి ఇవ్వకపోతే వైకాపా హాయంలో సాధిస్తాం.**

**ప్రజల ఆందోళన ప్రభుత్వం గుర్తించాలి.**

**మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి వెల్లడి.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని జిల్లా సాధన కోసం అవసరమైతే తాను ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఇంతవరకు ఎందుకు ఆ పని చేయడం లేదని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం దీక్ష శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఏదో మాట్లాడాలని అసెంబ్లీలో జిల్లా కోసం మాట్లాడారని మాట్లాడటం కాదని సాధించి చూపించాలని సూచించారు. ఇంతకాలం అసెంబ్లీలో మాట్లాడి ఎమ్మెల్యే పార్థ ఏమి సాధించారని తాము మాట్లాడకుండానే ఆదోని



అభివృద్ధి కోసం అన్ని సాధించానని స్పష్టం చేశారు. తాము మాట్లాడే వారు కాదని పని చేసి చూపించే వారిని స్పష్టం చేశారు. పెద్ద హరివనం మండలం గా గుర్తించి రద్దు చేశారని అది నిలుపుకోలేని ఎమ్మెల్యే మరో రెండు మండలాలు సాధిస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఆదోని జిల్లా కోసం ఆమరణ నిరాహార దీక్ష చేయాలని డిమాండ్ చేశారు ఆదోని ప్రాంతం ప్రజల ఆదోని జిల్లా డిమాండ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికైనా గుర్తించాలని ఆదోని డివిజన్లోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజలు ఆదోని జిల్లాగా కోరుకుంటున్నారని అన్నారు కూటమి ప్రభుత్వం జిల్లా చేయకపోతే వచ్చే వైకాపా ప్రభుత్వంలో తాము ఖచ్చితంగా ఆదోని మీ జిల్లా చేస్తామని సాధిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్ ఆదోని కోసం ఎవరు ఏమి చేయలేదని విమర్శించారు దీనికి స్పందించిన అక్కడే ఉన్న మాజీ



ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తాను ఆదోని కోసం ఎంతో చేశానని జాబ్ ఇచ్చారుఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రఘురామయ్య కృష్ణమూర్తి గౌడ్,వీరేష్,కోదండ ,సిపిఐ పట్టణ కార్యదర్శి వీరేష్,సహాయ కార్యదర్శి కే రమేష్ కుమార్ డిహెచ్పిఎస్ జిల్లా సమితి సభ్యులు ఏ విజయకుమార్ ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి జి అంజిత్ గౌడ్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఈ రామకృష్ణ ఏ శంకర్ సి నరసింహ ఎన్ ఈరన్న శ్రీరాములు బి రవి ప్రజానాటమండలి నాయకులు కే ఈరన్న వున్నారు. జె ఏ సి నాయకులు దస్తగిరి నాయుడు,నాగరాజు,ప్రకాష్, కమతం వెంకటేష్, గోపాల చారి న్యాయవాదులు కేజీ వెంకటేష్ ,విజయభాస్కర్ రెడ్డి, ఆనంద్ వీరేష్ హుసేని సాని, వీరన్న నాయుడు, సాయి మద్దతు తెలిపిన వారిలో వున్నారు.

# మహిళల భద్రత అధిక ప్రాధాన్యత కల్పిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టండి





రౌడీ షీటర్లు మళ్లీ నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోండి..

శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా విధులు నిర్వహించండి..

జిల్లా పోలీసు అదికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి సమీక్షా నిర్వహించడం జరిగింది. పోలీస్ స్టేషన్ల వారీగా యు ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేయడం జరిగింది. గ్రామ / వార్డులలో మహిళలలో ప్రజలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళల భద్రతపై అధిక ప్రాధాన్యతనిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టండి. శాంతి భద్రతల పరిరక్షణలో రాజి లేకుండా విధులు నిర్వహిస్తూ చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచండి రౌడీషీటర్లు మళ్లీ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. రికవరీ అయిన సెల్ఫోన్లని ప్రతినెల మొదటిరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి బాధితులకు నేరుగా అందించండి. రాబోయే లోక్ అదాలత్ సందర్భంగా కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి. నేర నియంత్రణలో బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఎన్ బి డబ్ల్యు లపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి పరిష్కార దిశగా చర్యలు తీసుకోండి. కాలేజీలు ,వసతి గృహాలు మరియు ప్రార్థన ఆలయాలు చర్చి ,మసీదు ,దేవాలయ పరిసర ప్రాంతాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం .జావలి ఐపీఎస్, రామంజి నాయక్ , శ్రీనివాస్ , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రమాద బీమా అమలు



ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సంఘాల నాయకులు

రూ.1.20 కోట్ల ప్రమాద బీమా, రూ.1,056 కోట్ల మూలనిధితో ఆరోగ్య పథకం

1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్స సౌకర్యం

పల్లె వెలుగు

ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య పథకం మరియు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ దశాబ్దాల కోరికను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన నిర్ణయాలపై ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా వర్తింపజేయడం, రూ. 1,056 కోట్ల మూలనిధితో ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పథకం ద్వారా 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించడం ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరటనిచ్చిందన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రివర్గం ఉద్యోగ వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిందని కొనియాడారు. ఈ నిర్ణయాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వ సంకల్పం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు ఆర్థిక భారం లేకుండా వైద్య సేవలు పొందగలరని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐకాస నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, పి. దామోదర్ రెడ్డి, చావా రవి, కే. వెంకటేశ్వర్లు, ఉపేందర్ రెడ్డి, జి. సదానంద గౌడ్, ఉమాదేవి, వి. రవీందర్ రెడ్డి, గిరి శ్రీనివాస్ రెడ్డి, ఖాదర్, టి. లక్ష్మన్, వి. లచ్చిరెడ్డి, కె. రామకృష్ణ, ఎస్. రాములు, రమేష్ పాక, సీహెచ్. శ్రీనివాస్, బాణాల రాంరెడ్డి, వి. భిక్షం, డా. నిర్మల, ఎల్. దశరథ్, గరికె ఉపేందర్ రావు, సుగంధిని, భూమేశ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



మాస్టర్ ప్లాన్ తొలి దశ పనులకు గడువు నిర్దేశం

భక్తులకు మెరుగైన సౌకర్యాలపై దృష్టి

నిత్య అన్నదాన సత్రం నిర్మాణానికి ₹25 లక్షల విరాళం ప్రకటింపు

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

పల్లె వెలుగు

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. నాలుగు దశల్లో రూ.695 కోట్ల వ్యయంతో రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలుపై సమగ్రంగా సమీక్షించారు. మాస్టర్ ప్లాన్ తొలి దశకు సంబంధించిన రూ.111.25 కోట్ల విలువైన పనులను 2027 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. ఈ ఏడాది వర్షాకాలానికి ముందే రూఫ్ స్థాయి పనులు పూర్తయ్యేలా కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణ పనుల కారణంగా రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో మౌలిక వసతుల విస్తరణ, భక్తుల సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పార్కింగ్, దర్శన మార్గాలు, తాగునీటి సదుపాయాలు, విశ్రాంతి కేంద్రాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. నిత్య అన్నదాన సత్రం నిర్మాణం కోసం దాతల సహకారంతో రూ.100 కోట్ల కార్పస్ నిధి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా తొలి విరాళంగా రూ.25 లక్షలు అందజేస్తానని కొండా సురేఖ ప్రకటించారు. భక్తుల సేవే ప్రధాన ధ్యేయమని, వేములవాడ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు సమయానికి పూర్తవుతాయని వారు స్పష్టం చేశారు.

# యువ ఆపద మిత్రులకు హైడ్రాలో అవకాశాలు




ప్రకృతి వైపరీత్యాల్లో సేవల వినియోగానికి హామీ

శిక్షణ పూర్తిచేసుకున్న 105 మంది వాలంటీర్లకు ధ్రువపత్రాలు

పల్లె వెలుగు

ప్రకృతి వైపరీత్యాల సమయంలో యువ ఆపద మిత్రుల సేవలను వినియోగించుకుంటామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. హైడ్రా విపత్తు స్పందన దళంలో నియామకాల సమయంలో కూడా వీరికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. "యువ ఆపద మిత్ర" పథకం కింద హైడ్రాలో శిక్షణ పూర్తిచేసుకున్న వాలంటీర్లకు ధ్రువపత్రాలు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన 105 మంది యువ వాలంటీర్లు ఫతుల్‌గూడలో వారం రోజుల పాటు ప్రత్యేక శిక్షణ పొందారు. ఫిబ్రవరి 18 నుంచి 24 వరకు నిర్వహించిన శిక్షణలో విపత్తుల సమయంలో ప్రజలను ఎలా రక్షించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, సహాయక బృందాలతో ఎలా సమన్వయం చేయాలి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రమాద సమయంలో స్థానికంగా స్పందించే తొలి వ్యక్తులుగా సేవలందించాల్సిన బాధ్యత యువ ఆపద మిత్రులదేనని కమిషనర్ పేర్కొన్నారు. శిక్షణ పొందిన ప్రతి వాలంటీరు తమ ప్రాంతంలో మరో పది మందిని సిద్ధం చేసి స్థానిక ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల సమయంలో హైడ్రాతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. హైడ్రా చేపడుతున్న చర్యలు కేవలం అత్యవసర సేవలకే పరిమితం కాకుండా, చెరువులు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు వరదలు లేని నగర నిర్మాణం లక్ష్యంగా హైడ్రా పనిచేస్తోందని కమిషనర్ చెప్పారు. శిక్షణ జీవితాంతం ఉపయోగపడేలా ఉండాలని, సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని , అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య, ఆర్ ఎఫ్ వో జయప్రకాశ్, విభాగాధికారి యజ్ఞనారాయణ, ఇన్స్పెక్టర్ శంషుద్దీన్, ఏడీఎఫ్‌వో మోహనరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువ ఆపద మిత్రులుగా హైడ్రాకు అండగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని వాలంటీర్లు తెలిపారు.

# అంగనవాడి, ఆయాలకు నెలకు 20 వేల జీతం పెంచాలి

ప్రాజెక్ట్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో సామూహిక దీక్షలు.



ఆదోని (పల్లె వెలుగు):

ఈరోజు ఆదోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు 2 వ రోజుసిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల ఆయాల సామూహిక దీక్ష లు ఆయాల అపర్ణ వినోదమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో , సిఐటియు కార్యదర్శి తిప్పన్న, మండల అధ్యక్షులు జే రామాంజనేయులు ఉపాధ్యక్షులు డి లక్ష్మన్న,ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వరలక్ష్మి సోమక్క మీరు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ను ప్రవేశపెట్టి ఇప్పటికే 50 సంవత్సరాలు అవుతున్న అంగన్వాడి సంస్థల్లో పనిచేస్తున్న ఆయ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని వేతనం పెంచకుండా చాకిరి చేయించుకుంటున్నారు ఆవేదన వ్యక్తం చేశారు. 2026-27 ఐసిడిఎస్ కు నిధులు తగ్గించిందని, బడ్జెట్ పెంచాలని బడ్జెట్ పెరుగుదల ఉన్న గతం కంటే ఇప్పుడు తగ్గించడం వల్లన ఐసిడిఎస్ కు అన్యాయం జరిగిందని, అంగన్వాడి ఆయాలకు నెలకు కనీస వేతనం ప్రకారం 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మోడీ అంగనవాడిలకు వేతనం పెంచాలని. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు పక్క రాష్ట్రాల కంటే ఎక్కువ వేతనం ఇస్తామని, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ప్రకారం కనీస వేతనం వర్కర్ కు నెల కు 26 వేల రూపాయలు ఆయాలకు నెలకి 20000 రూపాయలు పెంచే విధంగా బడ్జెట్ కేటాయించాలని, గ్రాచుటీ సౌకర్యాలు పెంచాలని,కాబట్టి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రాచుటీ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి. జీతాలు పెంచే వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా నిరసన దీక్షలు మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం చలో విజయవాడ మూడవ తేదీ మహాధర్నాను విజయవంతం చేసి శీతాలు సాధించుకునే అంతవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి ఆయాలు నాయకురాలు. అంతోనమ్మ, రంగమ్మ, సుగుణ, శిరీష , శాంతి వీరమ్మ , కీర్తన,పద్మ, రిజ్వానా, కరుణ, లలిత, శాంతి, సోమక్క లక్ష్మీదేవి, రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# "మావోయిస్టు రహిత భారత్" లక్ష్యానికి వేగం

హింసకు విరామం పలికి లొంగిపోయిన మావోయిస్టు నేతలు

అభివృద్ధి మార్గమే సరైన దారి అన్న సందేశం

తెలంగాణలో "ఆపరేషన్ కాగర్" విజయంపై అభినందనలు



పల్లె వెలుగు

మావోయిస్టు రహిత భారత్" లక్ష్యం స్పష్టతతో, దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని కేంద్ర నాయకత్వం అభిప్రాయపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర గృహ మంత్రి అమిత్ షా నాయకత్వంలో దేశవ్యాప్తంగా మావోయిస్టు వ్యతిరేక చర్యలు వేగవంతమయ్యాయని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలను ప్రధాన ప్రవాహంలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. సీనియర్ మావోయిస్టు నాయకులు దేవ్ జీ, రాజిరెడ్డి, దామోదర్, నర్సింహారెడ్డి హింస వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని గ్రహించి పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయాన్ని స్వాగతించారు. ప్రజాస్వామ్య మార్గాన్ని ఎంచుకోవడం సరైన నిర్ణయమని అభినందించారు. మావోయిజం, నక్సలిజం ద్వారా దశాబ్దాలుగా సాధించినది నష్టం, బాధ మాత్రమేనని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, పాఠశాలలు, ఆరోగ్య సేవలు, ఉపాధి అవకాశాలు కల్పించడం వల్లే ప్రజలు మార్పు వైపు ఆకర్షితులవుతున్నారని చెప్పారు. శాంతి, స్థిరత్వం ద్వారానే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. మిగిలిన మావోయిస్టులు కూడా హింసను విడిచిపెట్టి ప్రధాన ప్రవాహంలోకి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో నిర్వహించిన "ఆపరేషన్ కాగర్" విజయవంతం కావడంపై రాష్ట్ర పోలీసులను అభినందించారు. రాష్ట్ర పోలీసు మహానిర్దేశకుడు శివధర్ రెడ్డి, నిఘా విభాగపు మహానిర్వాహకురాలు సుమతి కృషిని ప్రశంసించారు. జాతీయ లక్ష్య సాధనకు ఇంకా కొంత సమయం మిగిలి ఉన్నందున భూగర్భంలో ఉన్న మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోవాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఖమ్మం శివారులో ఉద్రిక్త పరిస్థితి

వేలాది పోలీసులతో భారీ మోహరింపు

వెలగుమట్ల వినోబా నగర్‌లో కూల్చివేతల సన్నాహాలు

మీడియా ప్రవేశానికి ఆంక్షలు, బాధితుల ఆవేదన



పల్లె వెలుగు

ఖమ్మం నగర శివారులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వెలగుమట్ల వినోబా నగర్ భూదాన్ భూముల విషయంలో అధికారులు భారీ చర్యలకు సిద్ధమయ్యారు. నాలుగు జిల్లాల నుంచి వేలాది మంది పోలీసులను మోహరించినట్లు సమాచారం. భారీ సంఖ్యలో యంత్రాలతో పాటు పోలీసు బలగాలు అక్కడికి తరలించబడడంతో ఉదయం నుంచే ఉద్రిక్తత పెరిగింది. భూదాన్ భూముల్లో నిర్మించుకున్న పేదల ఇళ్లను కూల్చివేయడానికి రంగం సిద్ధమైందని స్థానికులు చెబుతున్నారు. పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సంయుక్తంగా చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమీప ప్రాంతంలోనే ఈ పరిణామాలు చోటుచేసుకోవడంతో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఏ క్షణమైనా కూల్చివేతలు ప్రారంభమయ్యే అవకాశముందని సమాచారం. కవరేజ్ కోసం వెళ్తున్న మీడియా ప్రతినిధులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పై అధికారుల ఆదేశాల మేరకే మీడియాకు అనుమతి ఇవ్వడం లేదని పోలీసు వర్గాలు చెబుతున్నట్లు సమాచారం. దీనిపై జర్నలిస్టులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇక తమ ఇళ్లను కోల్పోతామనే భయంతో నిర్వాసితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నామని, ఇప్పుడు అకస్మాత్తుగా వెళ్లిపోవాలని చెప్పడం అన్యాయమని వాపోతున్నారు. కొంతమంది యువకులు కర్రలతో సిద్ధమై ప్రతిఘటించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. బాధితుల ఆగ్రహం, పోలీసుల భారీ మోహరింపుతో ఖమ్మం శివారులో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## ఆదిలాబాద్ ఐటీ టవర్‌ను పరిశీలించిన కేటీఆర్

నిర్మాణ పురోగతిపై అధికారులతో చర్చ

ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐటీ విస్తరణ లక్ష్యం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ప్రాజెక్టు

పల్లె వెలుగు



ఆదిలాబాద్ పర్యటనలో భాగంగా భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.టి. రామారావు నిర్మాణంలో ఉన్న ఐటీ టవర్ భవనాన్ని పరిశీలించారు. ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, నిర్మాణ పురోగతి, మిగిలిన పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణం ఎంతవరకు పూర్తయిందో ప్రత్యక్షంగా పరిశీలించారు. ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐటీ సంస్థలను తీసుకెళ్లాలన్న లక్ష్యంతోనే ఆదిలాబాద్‌లో ఐటీ టవర్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించబడిందని కేటీఆర్ గుర్తుచేశారు. తన ఐటీ శాఖ మంత్రి హయాంలో ఈ ప్రాజెక్టుకు నిధుల మంజూరు జరిగిందని, ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. భవన నిర్మాణం పెద్ద మొత్తంలో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలోనే పూర్తయిందని కేటీఆర్ తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి ఐటీ సంస్థలను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక యువతకు తమ స్వస్థలంలోనే ఉపాధి లభించేలా ఐటీ మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం అవసరమని అన్నారు. ద్వితీయ శ్రేణి పట్టణాల అభివృద్ధి కోసం సాంకేతిక రంగాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఆదిలాబాద్ ఐటీ టవర్ పూర్తి స్థాయిలో ప్రారంభమైతే జిల్లాలో ఆర్థిక చైతన్యం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## రెడ్యాలలో రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి సీఎం నివాళి

పల్లె వెలుగు



మహబూబాబాద్ మండలం రెడ్యాలలో బిగ్ టీవీ ఛైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెన్నం శ్రీకాంత్ రెడ్డి తండ్రి రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దివంగత రాఘవేందర్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం తరపున అండగా ఉంటామని తెలిపారు. గ్రామంలో సంతాప వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్ రెడ్డి, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు రాంచందర్ నాయక్, భూక్యా మురళీ నాయక్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై రాఘవేందర్ రెడ్డికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ఘాటు విమర్శలు

అదిలాబాద్ జైలులో బాల్క సుమన్ పరామర్శ అనంతరం స్పందన

రైతు సంక్షేమంపై తీవ్ర ఆవేదన

అవినీతి ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్

పల్లె వెలుగు

అదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.టి. రామారావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను పూర్తిగా గాలికి వదిలేసిందని, దోపిడీ పాలన నడుస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలు పక్కనపెట్టి వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రజా సమస్యలపై చర్చ జరగడం లేదని, కేవలం వేల కోట్ల రూపాయల వ్యవహారాల గురించే చర్చ సాగుతోందని కేటీఆర్ అన్నారు. రెండేళ్ల కాలంలోనే ఢిల్లీకి పంపేందుకు వెయ్యి కోట్లు సిద్ధంగా ఉన్నాయంటే, రాష్ట్ర ప్రజల సొమ్ము ఇంకెన్ని వేల కోట్లు ఖర్చయి ఉంటాయో ప్రజలే ఆలోచించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల కష్టార్జిత ధనం ఎక్కడికి వెళ్తోందో ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమంపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలోనే రైతుల ఖాతాల్లో జమయ్యే రైతుబంధు నిధులు, ఇప్పుడు మార్చి వచ్చినా అందలేదని ఎద్దేవా చేశారు. రైతులకు రుణమాఫీ అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని, జొన్నలు, పత్తి వంటి పంటలను కొనుగోలు చేయడంలో ప్రభుత్వానికి సామర్థ్యం కనిపించడం లేదని విమర్శించారు. దీని వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని అన్నారు. ముఖ్యమంత్రి



అవినీతి ఆరోపణలపై బహిరంగంగా సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గతంలో జరిగిన ఓటుకు నోటు వ్యవహారాన్ని గుర్తుచేస్తూ, అవినీతి అంశాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు. ప్రజా ధనంపై ఎలాంటి అనుమానాలున్నా వాటిపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# పిసిపియన్డిటి చట్టం అమలుపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్







మహబూబాబాద్, ఫిబ్రవరి 24

మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్(సి–సెక్షన్) ప్రసవాల శాతాన్ని తగ్గించే దిశగా, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన కీలక సమీక్ష సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాల శాతాన్ని, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన సమీక్షించారు. ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ జిల్లా లోని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న సి సెక్షన్ ప్రసవాలు, పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం తీసుకుంటున్న చర్యల పైన ప్రారంభోపన్యాసం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన సందర్భాల్లో మాత్రమే సిజేరియన్ శస్త్ర చికిత్సలు నిర్వహించాలని, సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్యం, శిశువుల భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, గర్భిణీలకు సరైన కౌన్సెలింగ్ అందించి, వైద్యపరమైన కారణాలు ఉన్నప్పుడే సిజేరియన్ చేయాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు సిజేరియన్ రేటును నియంత్రణలో ఉంచి, పారదర్శకంగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. పిసిపియన్డిటి చట్టం ప్రకారం జిల్లా లోని స్కానింగ్ సెంటర్ లను తరుచుగా తనిఖీలు చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారి పైన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఆడ పిల్లల నిష్పత్తిని పెంచాలని పేర్కొన్నారు. జిల్లాలో సురక్షిత మాతృత్వాన్ని ప్రోత్సహించడం, అనవసర సిజేరియన్ శస్త్ర చికిత్సలను తగ్గించడం లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కో ఆర్డినేటర్ డాక్టర్ చింత రమేష్, ఐయంఏ అధ్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్, తొర్రూరు అధ్యక్షుడు డాక్టర్ రాజేందర్ రెడ్డి సంబంధిత విభాగాల అధికారులు, వైద్యులు, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు, సర్జన్లు, మెడికల్ ఆఫీసర్లు సమావేశంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయండి

వచ్చే నెలలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 2,160 ఇండ్లను ఒకే చోట నిర్మాణం. మార్చి మొదటి వారంలో సీఎం చేతుల మిదిగా ప్రారంభోత్సవం .పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

పల్లె వెలుగు

రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి. రాష్ట్ర చరిత్రలో ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు అందిస్తున్నామని పౌరసరఫరాల , నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం హుజూర్ నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల ప్లాట్లను రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పరిశీలించారు ..అనంతరం మంత్రి క్యాంప్ ఆఫీస్ లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2011 లో నాడు గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హుజూర్ నగర్ నియోజకవర్గంలో నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లుల్లో పనిచేసే వారికి ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కెట్ రేటుకి కొనుగోలు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని కానీ రాష్ట్ర విభజన తర్వాత ఆనాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేసి డంపింగ్ యార్డ్ మాదిరిగా మార్చిందని మండిపడ్డారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 సంవత్సరాల నా పట్టుదల , కృషి ఆకాంక్షలతో తిరుగి పనులను ప్రారంభించి ప్రాజెక్టును పూర్తిచేసి పేద ప్రజలకు అందించడం నా చిరకాల స్వప్నం నెరవేరుతుందన్నారు. దీనిని నా అదృష్టంగా భావిస్తున్నానని, 1 ప్లాట్ కు రూ. 6 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని ఒక్క ఫ్లాట్ విస్తీర్ణం 325 స్క్వేర్ ఫీట్ ఉంటుందని వివరించారు. రూ.75కోట్లతో అంతర్గత రోడ్లు, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ కొరకు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించినట్లు వెల్లడించారు. మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మొదటి విడతలో హుజూర్ నగర్ లోకల్ లో ఇండ్లు లేని వారికి, నిరుపేదలు, తెల్ల రేషన్



కార్డు కలిగిన 1000 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. రెండవ విడతలో హుజూర్నగర్ నియోజకవర్గంలోని పేదలకు అందించడం జరుగుతుందని ఎంపిక ప్రక్రియలో ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, తాసిల్దార్ లు పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపిక విషయంలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్పీ కే నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనపై.. వెల్దండలో కొవ్వొత్తుల ర్యాలీ

వెల్దండ ఫిబ్రవరి 24 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ జాతరలో దాడి చేసి పసికందు మృతికి కారణమైన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం వెల్దండ మండల కేంద్రం నుంచి హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి వద్ద గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు పసికందు ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ మౌనం పాటించారు. దోషులను కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా కుమ్మెర జాతర దర్శన సమయంలో గొడవ జరిగి మృతి చెందిన



విషయం అత్యంత హేయమైన చర్య అని ఆందోళన వ్యక్తం చేశారు.

# పటిష్ట ఇ.ఎస్.ఐ తోనే కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు

(పల్లె వెలుగు దినపత్రిక):

భారతదేశంలో అత్యున్నత కార్మిక ఆరోగ్య చట్టం (ఇ.ఎస్.ఐ.సి) 1952 ఫిబ్రవరి 24న ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఇ.ఎస్.ఐ వజ్రోత్సవాలు మొక్కుబడిగా జరుగుతున్నాయి. ఇఎస్ఐ కేంద్రంలో లక్ష 10 వేల కోట్ల రూపాయల నిధులు మూలుగుతున్నాయి. అయినా కేంద్ర ప్రభుత్వం నిధులు ఖర్చు పెట్టడానికి, ఈ పథకాన్ని విస్తృతంగా అమలు చేయడానికి సిద్ధపడటం లేదు. కార్మిక ఆరోగ్యానికి సంబంధించి ఇటువంటి పథకాలు ఏ దేశంలోనూ లేవు. సోషలిస్టు దేశాలలోనే కార్మికులకు అత్యంత ఉన్నత స్థాయి వైద్యం అందుతున్నది. పెట్టుబడిదారీ దేశాలన్నింటిలో ప్రైవేటు ఇన్సూరెన్స్ మాత్రమే అమలవుతున్నది. వ్యాధినిబట్టి డబ్బులు భరించలేని స్థాయిలో ఖర్చయినాడ ఆరోగ్యాలు మెరుగుపడటం లేదు. పెట్టుబడిదారీ దేశాల్లో ప్రైవేటు ఇన్సూరెన్స్ వైద్యం పేరుతో ప్రజల జేబులకు చిల్లు పడుతున్నాయి. ఇఎస్ఐలో క్యాన్సర్ లాంటి తీవ్రమైన వ్యాధులకు ప్రభుత్వమే ఎంతైనా ఖర్చుపెట్టాలి. ఆ బాధ్యత ఇఎస్ఐది. వ్యాధినిబట్టి డబ్బుకు పరిమితి లేదు. అలాగే కార్మికులు దీనికోసం ఖర్చు పెట్టేది నామమాత్రం. కార్మికులు తమ జీతంలో 0.75 శాతం కట్టాలి. అంటే నెలకు సుమారు 200 రూపాయల లోపు కటింగ్ అవుతుంది. యాజమాన్యం 3.25 శాతం మాత్రమే చెల్లిస్తున్నది. ప్రతి నెలా 15వ తేదీ నాటికి కార్మికుని జీతం నుంచి కటింగ్ చేసి ఇఎస్ఐకు జమ చేస్తారు. ఇఎస్ఐ పథకం ఉత్పత్తి రంగంలోని కనీసం 10 మంది నుంచి పని చేసే పరిశ్రమలన్నింటికీ వర్తిస్తుంది. ప్రభుత్వం నిర్ణయించిన ఇతర సంస్థలు వార్తా సంస్థలు, సినిమా హాళ్ళు, రవాణా సంస్థలు, దుకాణాలు, హోటళ్లు, ప్రైవేట్ విద్యా, వైద్య సంస్థలన్నింటికి వర్తిస్తాయి. కార్మికుల నెల జీతం రూ.21,000 లోపు ఉన్నవారికి మాత్రమే వర్తిస్తున్నది. కార్మికుని కుటుంబ సభ్యులందరికీ ఈ పథకం వర్తిస్తుంది. కార్మికులకు జీతం పరిమితులు లేకుండా చేయాలని సిఐటియు ఇఎస్ఐ బోర్డులో పదేపదే డిమాండ్ చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఫలితంగా రూ.21 వేలు నెల జీతం దాటిన కార్మికులందరూ ఇఎస్ఐ పరిధి నుండి బయటకు నెట్టబడుతున్నారు. తరువాత వారి ఆరోగ్య ఖర్చులు అపరిమితంగా పెరుగుతున్నాయి.



బీమాదారులైన కార్మికులు (తొమ్మిది నెలల సర్వీసు తరువాత) జబ్బు పడినప్పుడుడపని చేయని 91 రోజులకు సరాసరి వేతనంపై 70 శాతం జీతం చెల్లించాలి. జ్వరం, మలేరియా, టైఫాయిడ్ లాంటి 3 రోజులు పైగా అనారోగ్యానికి గురైనా సెలవుపై జీతం చెల్లింపు వర్తిస్తుంది. దీర్ఘకాల అనారోగ్యం పాలైతే 2 సంవత్సరాల కాలంలో 156 రోజులు చందా చెల్లించి ఉండాలి. వైద్యుల సిఫారసు మేరకు దీర్ఘకాల వ్యాధులకు 80 శాతం జీతాలు చెల్లించాలి. 730 రోజుల వరకు ఇది చెల్లించబడుతుంది. ప్రమాదం జరిగినట్లయితేడఉద్యోగంలో చేరిన మొదటి రోజు నుండి ఈ చట్టం వర్తిస్తుంది. ప్రమాదం నుండి పూర్తిగా కోలుకునే వరకు 90 శాతం వేతనం కార్మికులకు చెల్లించాలి. విధి నిర్వహణలో జరిగిన ప్రమాదం వలన పూర్తి లేదా పాక్షిక అంగవైకల్యానికి గురైన కార్మికునికి మెడికల్ బోర్డు నిర్ధారణ ప్రకారం పూర్తి జీతం పెన్షన్ రూపంలో చెల్లించాలి. అదేవిధంగా, కార్మికురాలు ప్రసవించినప్పుడు వైద్యంతో పాటు పూర్తి జీతం కూడా చెల్లించాలి. కార్మికుల జీతంలో ఇఎస్ఐ కి చెల్లించే మొత్తం ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఉంటుంది. ఇఎస్ఐ వైద్య కళాశాలలోని మెడికల్ సీట్లలో సగ భాగం సీట్లు కార్మిక బీమా సభ్యుల పిల్లలకు మాత్రమే ఇవ్వాలి. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ ఇఎస్ఐ మెడికల్ కాలేజీగాని విశాఖపట్నంలో రానున్న మెడికల్ కాలేజీలో రాష్ట్రంలోని ఇఎస్ఐ కార్మికులకే హక్కు ఉంటుంది. పరిశ్రమల మూసివేత, రిట్రెంచ్‌మెంట్ వంటివి జరిగినప్పుడు కార్మికులకు 24 నెలల వరకు జీతంలో 40 శాతం నిరుద్యోగ భృతిగా చెల్లించాలి. ప్రమాదంలో మరణించిన కార్మికుని భార్యకు కూడా వితంతు పెన్షన్ జీవితాంతం వర్తిస్తుంది. ఇఎస్ఐ బీమాదారులకు చట్టం తెచ్చినప్పుడు నిర్ణయించిన కాలం చెల్లిన రేట్లను ఇప్పటికీ అలాగే కొనసాగిస్తున్నారు. అంత్యక్రియలకు రూ.15 వేలు, ప్రసూతికి రూ.7,500 ఏ మాత్రం సరిపోవు. ఈ చట్టంలో కార్మికులకు అనుకూలంగా మార్పులు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. కానీ లేబర్ కోడ్స్ ప్రకారం ఉన్న హక్కులు కూడా హరించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. కార్మికులందరికీ ఇఎస్ఐ సౌకర్యాన్ని అమలు చేయాలి. పాత కాలం నాటి వైద్య సదుపాయాలను ఆధునిక స్థాయికి అనుకూలంగా మార్చాలి. రాష్ట్రం విడిపోయిన తరువాత వైద్య కళాశాలతో కూడిన ఇఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించాలి. 2016లో నాటి కేంద్ర కార్మిక శాఖా మంత్రి బండారు దత్తాత్రేయ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబులు విశాఖపట్నం జ్వరం, మలేరియా, టైఫాయిడ్ లాంటి 3 రోజులు పైగా అనారోగ్యానికి గురైనా సెలవుపై జీతం చెల్లింపు వర్తిస్తుంది. దీర్ఘకాల అనారోగ్యం పాలైతే 2 సంవత్సరాల కాలంలో 156 రోజులు చందా చెల్లించి ఉండాలి. వైద్యుల సిఫారసు మేరకు దీర్ఘకాల వ్యాధులకు 80 శాతం జీతాలు చెల్లించాలి. 730 రోజుల వరకు ఇది చెల్లించబడుతుంది. ప్రమాదం జరిగినట్లయితేడఉద్యోగంలో చేరిన మొదటి రోజు నుండి ఈ చట్టం వర్తిస్తుంది. ప్రమాదం నుండి పూర్తిగా కోలుకునే వరకు 90 శాతం వేతనం కార్మికులకు చెల్లించాలి. శీలానగర్‌లో వేసిన ఇఎస్ఐ శిలాఫలకానికి నేటికీ మోక్షం లభించలేదు. మెడికల్ కాలేజిని 2 ముక్కలు చేసి ఒక ముక్కను చంద్రబాబు ఇటీవలే అమరావతికి బదాలాయించారు. ఇఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో? రాష్ట్రంలో విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో ప్రాంతీయ ఇఎస్ఐ కార్యాలయాలున్నాయి. కార్మికులు విస్తారంగా పెరుగుతున్నా ఇఎస్ఐ సౌకర్యాలు అధ్వానంగా ఉన్నాయి. మందులు నాశిరకంగా వుంటున్నాయి. రాజకీయ నాయకుల అవనీతికి ఇఎస్ఐ ఆలవాలంగా మారింది. ఇక్కడ డాక్టర్లు, సిబ్బంది అందరికీ కొరతే. రాష్ట్ర ప్రభుత్వం ఇఎస్ఐ డాక్టర్లు, సిబ్బందిని నియమించాలి. కేంద్ర ప్రభుత్వం ఇఎస్ఐ నిధులు మంజూరు చేయాలి. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేక వీటి మధ్యలో ఇఎస్ఐ నలిగిపోతున్నది. ఇఎస్ఐ ఏర్పడి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగాడఈ సమస్యల పరిష్కారానికి కార్మికవర్గం ఆందోళనకు దిగవలసి వుంది.

# ఎ.ఐ అవకాశాలు.. ఆందోళనలు

(పల్లె వెలుగు దినపత్రిక):




దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా–ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026' సందర్భంగా అనేక కీలకాంశాలు తెరమీదకు వచ్చాయి. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలే ప్రశ్నార్థకంగా మారాయి. అంతర్జాతీయ స్థాయిలో నాయకత్వం వహించే సంగతి అలా ఉంచితే ప్రపంచ స్థాయికి సరితూగే లేదా దగ్గరగా ఉన్న పునాది స్థాయి వ్యవస్థ (ఫౌండేషన్ మోడల్) కూడా మన దగ్గర లేదు. ఈ రంగంలో ఇప్పటికే నాయకత్వం వహిస్తూ ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తున్న అమెరికా, చైనాలు పెద్ద ఎత్తున నైపుణ్యాలను, పరిశోధనలను విస్తృతం చేస్తుండగా, మనం ఏం చేయాలి, ఎలా చేయాలి అన్న దాని దగ్గరే నిలబడిపోయాం. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, అన్ని అంశాలకు అమెరికా వైపు చూసే నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో చర్యలు తీసుకోవడం అనుమానమే! అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఇప్పటి వరకు అటువంటి ప్రకటన ఏదీ కేంద్ర ప్రభుత్వం నుండి వెలువడకపోవడమే ఈ అనుమానానికి కారణం. ఫౌండేషన్ మోడల్ సంగతి అలా ఉంచితే, లార్జి మోడల్స్ ట్రైనింగ్‌కు అవసరమైన హైపర్ స్కేల్ డేటా సెంటర్లు కూడా అందుబాటులో లేవు. ఇవేవీ లేకుండా గ్లోబల్ లీడర్‌షిప్ గురించి, అప్పుడు వెల్లువెత్తే అవకాశాల గురించి మాట్లాడటం ఆకాశానికి నిచ్చెనలు వేయడమే! ఇంపాక్ట్ సమ్మిట్ కోసం నీతి ఆయోగ్ రూపొందించిన నివేదిక ప్రకారం ఎఐ రంగంలో మన దేశం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి మరో పది నుండి ఇరవై ఏళ్లు పడతాయట! ఒక వార్తా సంస్థకు ఇచ్చిన 'ప్రత్యేక' ఇంటర్వ్యూలో 2047 నాటికి ఎఐ రంగంలో భారత్‌ను సూపర్ పవర్‌గా నిలపనున్నట్లు ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 'కేవలం ఎఐ వినియోగదారునిగా కాకుండా ఎఐ సృష్టికర్తగా, ఎఐ విప్లవంలో భాగస్వామి దశ నుండి దానిని శాసించే స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతున్నాం' అని మోడీ అన్నారు. ఈ మాటలు ఎలా ఉన్నప్పటికీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో శరవేగంగా మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో అప్పటికి పరిస్థితులు ఎలా ఉంటాయో, ఏ కొత్త సాంకేతికత ఉనికిలోకి వస్తుందో తెలియదు! మరోవైపు ప్రపంచంలో ఎఐ అభివృద్ధి విస్ఫోటనం చెందుతోంది. శక్తివంతమైన నమూనాలకు శిక్షణ ఇచ్చే కంప్యూటింగ్ శరవేగంగా పెరుగుతోంది. ప్రత్యేకమైన చిప్‌ల తయారీ కోసం పెద్దఎత్తున పోటీ జరుగుతోంది, భారీ టెక్ సంస్థలు ఎఐలోకి పెద్ద మొత్తాలను కుమ్మరిస్తున్నాయి. 2024 నుండి అమెరికా, చైనాలు ఈ రంగంపై దృష్టి సారించి భారీ మొత్తంలో ఖర్చు చేస్తుండగా, మన దేశంలో మోడీ సర్కారు ఈ రంగ అభివృద్ధి కోసం ఎంత ఖర్చు చేయనుందన్న విషయంలో ఇప్పటి వరకు స్పష్టత లేదు. మరోవైపు ఎఐ వద్ధి పేరుతో వ్యక్తిగత గోప్యతకు ముప్పు తలెత్తే ప్రమాదం ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడనుంది. న్యాయవ్యవస్థలో కూడా ఎఐ వినియోగంపై జాగ్రత్త అవసరమని ఇటీవల సుప్రీంకోర్టు సూచించింది. ఆరోగ్య రంగంలోనూ ఇటువంటి ఆందోళనలే వ్యక్తమవుతున్నాయి. మీడియా, రాజకీయ రంగాల్లో డీప్‌ఫేక్‌ల భయాలు ఇప్పటికే ప్రారంభమైనాయి. పెద్ద టెక్ సంస్థల ఆధిపత్యం పెరిగితే డేటా, మౌలిక వసతులు వారి చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బలమైన పారదర్శక చట్టాలు, డేటా రక్షణ, నైతిక నియంత్రణ, సమగ్ర శిక్షణ విధానాలను అందరితో చర్చించి పారదర్శకంగా రూపొందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. అదే విధంగా దేశంలో ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, డేటా సెంటర్లు, ఫౌండేషన్ మోడల్స్, చిప్ తయారీ వంటి అంశాలపై దృష్టి సారించాలి. ఢిల్లీ ఎఐ సదస్సులో చోటుచేసుకున్న సాంకేతిక లోపాలతో పాటు, మేడ్ ఇన్ చైనా రోబోడాగ్‌ను తమ సొంత ఆవిష్కరణగా ప్రకటించుకుని నగుబాటైన గల్గోటియాస్ యూనివర్శిటీ నిర్వాకం అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను మసకబార్చాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి.

# మత విభజనల నేపథ్యంలో వెల్లివిరిసిన సంఘీభావం

1946 నావికాదళ తిరుగుబాటుకు 80 ఏళ్లు

(పల్లె వెలుగు దినపత్రిక):

బ్రిటిష్ వలస పాలనాధికారులు నావికాదళ సైనికుల విప్లవాన్ని తిరుగుబాటుగా చిత్రీకరించ చూశారు. దీనిని స్థానికంగా కట్టుతప్పిన మిలిటరీ క్రమశిక్షణగానో, నావికా ప్రమాణాల రీత్యా పైఅధికారుల ఆదేశాలు పాటించక పోవడంగానో తక్కువ చేసి చూపించేందుకు ప్రయత్నించారు. అయితే ఈ పరిణామాలను సంక్షిప్తంగా పరిశీలించినా ఈ విప్లవ స్థాయి ఏమిటో మనం అర్థం చేసుకోవచ్చు. 1946లో చోటుచేసుకున్న రాయల్ నావికదళ తిరుగుబాటుకు ఫిబ్రవరి 18 నాటితో 80 సంవత్సరాలు పూర్తయ్యాయి. బొంబాయిలోని నావికాదళ బారక్‌లలో మొదలైన ఈ సాయుధ విప్లవం అతి వేగంగా వీధులన్నింటా వ్యాపించింది. ప్రజల మద్దతు కూడగట్టుకున్నది. సంక్షుభిత కాలంలో అతి స్వల్ప కాలమే మనగలిగినప్పటికీ ఈ విప్లవ ప్రాధాన్యతను 80 ఏళ్ళ తరువాత మరోసారి మననం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. అది కూడా దక్షిణాసియా ఖండంలో మునుపెన్నడూ లేనంత స్థాయిలో మత విశ్వాసాల మధ్య ఉండాల్సిన అంత:సంబంధాలు మరింతగా దిగజారుతున్న నేపథ్యంలో ఈ అవసరం మరింత ఎక్కువగా ఉన్నది. విప్లవమా? తిరుగుబాటా? రాయల్ నావికాదళ విప్లవానికి కేంద్ర నాయకత్వం అంటూ లేని కారణం చూపి ఇది స్థానికంగా కట్టుతప్పిన మిలిటరీ క్రమశిక్షణ మాత్రమే. నావికా ప్రమాణాల రీత్యా ఇది పై అధికారుల ఆదేశాలను ధిక్కరించడం మాత్రమేనని పేర్కొంటూ బ్రిటిష్ వలస పాలనాధికారులు ఈ విప్లవాన్ని తక్కువ చేసి చూపించడానికి దీనిని తిరుగుబాటుగా అభివర్ణించారు. కాని ఫిబ్రవరి18–22 తేదీల మధ్య నెలకొన్న పరిణామాలను పరిశీలిస్తే ఈ విప్లవ స్థాయిని మనం అర్థం చేసుకోవచ్చు. 1946 ఫిబ్రవరి 18న బొంబాయిలోని హెచ్.యం.ఐ.యస్ తల్వార్ విభాగానికి చెందిన వందలాది మంది రాయల్ నావికాదళ సైనికులు నిరాహార దీక్షకు పూనుకోవడంతో విప్లవానికి బీజం పడింది. నాణ్యత లేని ఆహారం, అతి తక్కువ వేతనాల చెల్లింపు, బ్రిటిష్ అధికారులు వర్ణవివక్షకు పాల్పడడానికి వ్యతిరేకంగా ఈ దీక్ష ప్రారంభమైంది. ఈ వార్త అతి వేగంగా కోట లోపల ఉన్న బారక్‌లకు పాకింది.



బొంబాయి రేవులో లంగరు వేసి ఉన్న 22 ఓడలలో సరుకుల ఎగుమతి, దిగుమతులు నిలిచిపోయాయి. ఈ ఓడల మీద కాంగ్రెస్, ముస్లిం లీగ్, కమ్యూనిస్టు పార్టీల జెండాలను ఎగురవేశారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలు చేతబూని సైనికులు బొంబాయి పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. నిరాహారదీక్ష శిబిరంలోనే సమ్మె కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. స్థానిక సమస్యలతో పాటు భారతీయ సైన్యాన్ని జైళ్ళ నుండి విడుదల చేయించాలన్న అంశాన్నీ చేపట్టారు. ఫిబ్రవరి 21న శాంతియుత నిరాహార దీక్ష నగరంలో సాయుధ తిరుగుబాటుగా పరిణమించింది. బారక్‌లలో ఉన్న సిపాయిలు బ్రిటిష్ సైనికుల మీద కాల్పులు సాగించారు. ఒడ్డున పోరాడుతున్న సిపాయిలకు దన్నుగా ఓడలలో తిరుగుబాటుకు పూనుకున్నవారు కూడా తుపాకులు చేతబూనడంతో పూర్తి స్థాయి మిలిటరీ యుద్ధం ప్రారంభమైంది. ఆ తరువాత ఐదు రోజుల పాటు ఈ తిరుగుబాటు అటు కరాచీ నుండి బొంబాయికిడమద్రాస్, కొచ్చిన్, అండమాన్ దీవుల రేవులకు విస్తరించింది. 78 ఓడలు, ఢిల్లీ సహా మొత్తం 20 నావికా స్థావరాల్లోని 20,000 మంది సిపాయిలు ఈ విప్లవంలో పాల్గొన్నారు. భారత దేశ వలస పాలనా వ్యతిరేక పోరాటానికి వేగుచుక్క వంటి ఈ విప్లవోద్యమం గురించిన అమూల్యమైన జ్ఞాపకాలు ప్రజల మనసుల్లో అవశేష మాత్రంగా మిగిలాయి. దేశ విభజన కాలంలో చెలరేగిన మత విద్వేషాగ్నుల మూలంగా క్రమంగా ఈ విప్లవోద్యమ స్ఫూర్తి పూర్తిగా అడుగుకి జారిపోయింది. సంఘీభావ సందర్భం.. మత ఉద్రిక్తతల నేపథ్యంలో సిపాయిల విప్లవానికి ఉన్న విశాల ప్రాధాన్యతను మనం అంచనా వేసుకోవడం అత్యంత ఆవశ్యకం. బొంబాయి కూడా ఈ మత ఉద్రిక్తతలకు మినహాయింపు కాదు. ఈ నగరంలో కూడా మత ఘర్షణలు చెలరేగాయికానీ 1946 ఫిబ్రవరిలో జరిగిన నావికాదళ సిపాయిల విప్లవం సందర్భంలో స్వల్పకాలికంగానే అయినప్పటికీ అపూర్వమైన మత సామరస్యం వెల్లివిరిసింది. బ్రిటిష్ సైన్యానికి, భారతీయ సిపాయిలకు మధ్య ఘర్షణలు నెలకొన్న నేపథ్యంలో బొంబాయి పురవీధుల్లో హిందూ–ముస్లిం నిరసనకారులు పెద్దఎత్తున ప్రదర్శన సాగించారు. సిపాయిలపై కాల్పులకు నిరసనగా హర్తాళ్ పాటించారు. మధ్యాహ్నం నుండి ప్రదర్శకులు ప్రభుత్వ పోస్టాఫీసుల మీద దాడులు చేశారు. ట్రామ్ పట్టాలు పెకిలించి వేశారు. ఎక్కడికక్కడ రోడ్ల మీద బారికేడ్లు పెట్టారు. రోడ్ల మీద చలిమంటలు రగిలించారు. యావత్ బొంబాయి నగరం స్థంభించిపోయింది. ముస్లిం నివాస ప్రాంతాలైన భేండి బజార్, మిల్ డిస్ట్రిక్ట్ లలో పోలీసులు, కార్మికుల మధ్య రాళ్ళ రువ్వే పోరాటం సాగింది. ఫిబ్రవరి 22 నాటికి ఈ విశాలమైన ప్రజా సంఘీభావం వలస పాలనకు వ్యతిరేకంగా ప్రజా విప్లవంగా రూపుదిద్దుకున్నది. బొంబాయి నగరాన్ని పాలిస్తున్న బ్రిటిష్ అధికారులకు వ్యతిరేకంగా కార్మికులు, విద్యార్థులు, పేదల వాడల్లోని జనం రోడ్ల మీదకు వచ్చారు. ప్రదర్శనలు నిర్వహించారు. అనేకచోట్ల బారికేడ్లు పెట్టారు. రవాణాను విచ్ఛిన్నం చెయ్యడానికి కనబడిన బ్రిటిష్ సైనిక వాహనాలను, బస్సులను తగలబెట్టారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నిరసన పిలుపుల సందర్భంగా స్థబ్దుగా ఉండే ముస్లిం జన సముదాయ నివాస ప్రాంతాలు ఈసారి ఆందోళనకు ప్రధాన కేంద్రాలుగా మారాయి. సామాజికంగా విభిన్న తరగతులు, మతాలకు చెందినవారు ఈ ఉమ్మడి ప్రాంతాలను కాపుకాసి బారికేడ్లు నిర్మించారు. దీంతో నగరంలోని ఇతర ప్రాంతాలకూ ఈ ఉద్యమం విస్తరించింది. త్రివర్ణ పతాకాలు, ముస్లింలీగ్ జెండాలు, ఎర్రజెండాలతో జనం వీధుల్లో భారీగా పోగయ్యారు. బొంబాయి మిల్స్ సెంటర్ ఈ తిరుగుబాటుకు కేంద్రంగా మారింది. అన్ని టెక్స్‌టైల్ మిల్లులు, రైల్వే వర్క్‌షాప్‌లు, ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. వాటితో పాటే స్కూళ్ళు, కాలేజీలు కూడా మూసివేశారు. మిల్స్ సెంటర్ మొత్తం కార్మికులు, పోలీసులతో జనం వీధి పోరాటాలకు తలపడ్డారు. పోలీసు ఠాణాలను అగ్నికి ఆహుతి చేశారు. ఈ ఘర్షణలతో వందలాది మంది గాయపడ్డారు. బ్రిటిష్ ప్రభుత్వం ఈ ప్రజా తిరుగుబాటును అణిచి వెయ్యడానికి ఆయుధ శకటాలను, సైనిక పటాలాలను దించింది.

# కొనసాగిన అంగన్‌వాడీల నిరసన

(పల్లె వెలుగు దినపత్రిక):



సమస్యలను పరిష్కరించాలని ఎపి అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు అంగన్ వాడీలు రిలే నిరహారదీక్షలు మంగళవారం కొనసాగాయి. అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్ల సమ స్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అమలాపురం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ ధర్నాకు యూనియన్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి రత్నకుమారి అధ్యక్షత వహించగా మాజీ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు పాల్గొని మద్దతు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ 2019 నుంచి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీల వేతనాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖకు కేటాయించిన రూ.4259 కోట్లు ఏమాత్రం సరిపోవన్నారు. కనీసం పౌష్టికాహార పంపిణీకి కూడా ఇది చాలదని విమర్శిం చారు. 2024 జూలైలో వేతనాలు పెంచుతామని ప్రభుత్వం రాతపూర్వక హామీ ఇచ్చి, నేడు బడ్జెట్‌లో మొండిచేయి చూపడం దారుణమని ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న 1810 మినీ అంగన్‌వాడీ సెంటర్లను క్వాలిఫికేషన్ నిబంధనలు సడలించి మెయిన్ సెంటర్లుగా మార్చాలని, గ్రాట్యూటీ అమలుకు తక్షణమే మార్గదర్శకాలు విడుదల చేయాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి, మరణించిన వారి కుటుంబాలకు పెన్షన్, ఇతర బెనిఫిట్స్ అందించాలన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన పోరాటానికి అందరూ మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ నెల 26, 27 తేదీల్లో కలెక్టరేట్ వద్ద జరిగే ఆందోళనలను, మార్చి 2న విజయవాడలో జరిగే మహాధర్నాను అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# విద్వేషానికి చోటివ్వరాదు



(పల్లె వెలుగు దినపత్రిక):

విద్యా కుసుమాలను వికసింపజేసే విశ్వవిద్యాలయాల్లో విద్వేష విషాన్ని చిమ్మేందుకు పరివార్ శక్తులు యత్నించడం దారుణం. విద్యాపరమైన శాస్త్ర, సాంకేతిక అంశాలతో మేధోమథనం జరగాల్సిన విద్యాలయంలో మత విద్వేషాలు వద్దన్నందుకు బుధవారంనాడు వర్శిటీతో ఏ మాత్రం సంబంధంలేని దాదాపు 50 మందికిపైగా మూకగా దూసుకువచ్చి భయోత్పాతం సృష్టించడం క్షంతవ్యం కాదు. చరిత్ర ప్రసిద్ధికెక్కిన ఆంధ్రా యూనివర్శిటీలో మతోన్మాద చర్యలను అడ్డుకోవాలని వైస్‌ఛాన్సలర్‌ను కోరేందుకు వెళ్తున్న విద్యార్థులపై దాడులకు పాల్పడడం విధ్వంసకర చర్య. కొద్ది రోజులుగా వర్శిటీతో సంబంధంలేని ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన కొందరు ఎయులో ఒక పథకం ప్రకారం మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తుండగా ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎఫ్ తదితర విద్యార్థి సంఘాలు ఎప్పటికప్పుడు నిరసనలు తెలుపుతున్నాయి. దాన్ని సహించలేని వర్సిటీతో సంబంధం లేని ఆర్‌ఎస్‌ఎస్ వ్యక్తులు తమను నిలదీసిన విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై భౌతికంగా దాడి చేయగా ఒక విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. దాడి అనంతరం అయినా చేసిన తప్పునకు లెంపలు వేసుకోవడం మాని 'అధికారంలో మేమే ఉన్నాం.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు' అని ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన వారు నినాదాలు చేయడం బరితెగింపే! ఇంత జరుగుతున్నా ఎయు వైస్ ఛాన్స్‌లర్, ఉన్నతాధికారులు మాటలకే పరిమితమయ్యారు తప్ప దాడులకు దిగిన గూండాలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సబబు కాదు. క్యాంపస్‌లో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీస్తున్న అరాచక శక్తులపై తక్షణమే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలి. అందుకోసం విశ్వవిద్యాలయ యాజమాన్యం సిద్ధం కాకపోతే రాష్ట్రప్రభుత్వం అయినా స్పందించాలి. లేకపోతే విశ్వవిద్యాలయాల్లో మత విద్వేష వ్యాప్తికి టిడిపి, జనసేన కూడా పాల్పడుతున్నాయని రాష్ట్ర ప్రజలు భావించకతప్పదు. తనను తాను సెక్యులర్ పార్టీగా చెప్పుకొనే టిడిపి ప్రతిష్ట కోల్పోవలిసి వస్తుంది. తస్మాత్ జాగ్రత్త! దేశంలోని విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యాలయాల్లో భావ ప్రకటనా స్వేచ్ఛకు సంకెళ్లు పడుతున్నాయి. ప్రగతిశీల గొంతుకలు వినిపించేవారిపై నిర్బంధం కొనసాగుతోంది. అసమ్మతి, విమర్శతో సహా అర్థవంతమైన చర్చలకు కేంద్రాలుగా భాసిల్లవలసిన ఉన్నత విద్యా కేంద్రాలు నేడు మతతత్వ కార్యక్రమాలకు కేరాఫ్‌గా మారుతుండడం బాధాకరం. ఇటీవల ప్రముఖ నటుడు, సామాజికవేత్త నసీరుద్దీన్ షాకు ముంబయి విశ్వవిద్యాలయం పంపిన ఆహ్వానాన్ని చివరి క్షణంలో వెనక్కి తీసుకుంది. 'క్రిటికల్ ఫిలాసఫీ ఆఫ్ క్యాస్ట్ అండ్ రేస్' పేరిట ఇటీవల న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన సమావేశం తీవ్రమైన రాజకీయ ఒత్తిడిని, పాలనా యంత్రాంగం నుంచి అడ్డంకులను ఎదుర్కోవాల్సి వచ్చింది. సమావేశంలో కులం, జాతి గురించి ఎందుకు చర్చించాల్సి వచ్చిందో, దాని వెనుక ఉన్న ఉద్దేశమేమిటో తెలుసుకునేందుకు నిజ నిర్ధారణ కమిటీని సైతం ఏర్పాటు చేశారంటే భావ ప్రకటనా స్వేచ్ఛను ఎంతలా అదిమిపెడుతున్నారో బోధపడుతోంది. అదే విధంగా 'భూమి, ఆస్తి, ప్రజాస్వామ్య హక్కులు' పేరిట సెమినార్ సిరీస్‌కు హాజరు కావలసిన సామాజిక శాస్త్రవేత్త నందినీ సుందర్‌కు ఢిల్లీ యూనివర్సిటీ అనుమతి నిరాకరించింది. ఈ ఘటనలను గమనిస్తే విశ్వవిద్యాలయాల్లో సెన్సార్‌షిప్ అనేది ఏ విధంగా అమలవుతున్నదో అర్థమవుతుంది. వర్సిటీలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలకు 'జాతీయ', 'జాతి వ్యతిరేక' ప్రాజెక్టులుగా ముద్ర వేస్తున్నారు. కులం, లింగం, మైనారిటీ హక్కులు, జాతీయ వాదం, రాజ్య హింస వంటి అంశాలపై విమర్శనాత్మక దృక్పథాలను కలిగి ఉండడాన్ని 'జాతి వ్యతిరేక' లేదా 'రాజకీయ ప్రేరేపిత'మైనవిగా ఆరోపిస్తున్నారు. తద్వారా పాలక పక్షాల సిద్ధాంతాలు, భావజాలాలే దేశభక్తిపూరితమైనవిగా ప్రచారంలోకి తేవాలని యత్నిస్తున్నారు. భిన్నత్వంలో ఏకత్వం, పరమత సహనం వంటి ఈ దేశ లక్షణాలను దెబ్బతీసేందుకు పరివార్ శక్తులు సాగిస్తున్న కుయత్నాలను భారతీయులంతా ఐక్యంగా తిప్పిగొట్టాలి. విద్యాలయాలు ప్రజాస్వామిక, లౌకిక భావనలను పెంపొందించేవిగా ఉండాలేతప్ప విద్వేష వ్యాప్తికి చోటివ్వరాదు.

# హైదరాబాద్ పోలీసుల భారీ ఆపరేషన్




'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 32 బఅందాలతో 16 రాష్ట్రాల్లో 10 రోజుల పాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నిందితులపై దేశవ్యాప్తంగా 1,055 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటి వరకు వీరు పలు సైబర్ నేరాల్లో రూ.127 కోట్లకు పైగా మోసాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. వారి నుంచి రూ.36 లక్షల నగదుతో పాటు 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్‌కార్డులు, 152 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 234 డెబిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# మేడిగడ్డ రిపేర్‌కు, పోలవరానికి లింకేంటి-పూర్తయ్యేదెన్నడు

(పల్లె వెలుగు దినపత్రిక):



మేడిగడ్డ మరమ్మతులు పూర్తయ్యేదెన్నడు? అనే ప్రశ్నకు అచ్చయిన వార్త తేటతెల్లం చేసింది. ఆ వార్తా కథనం ప్రకారం.. వచ్చే ఏడాది అంటే 2027 వేసవిలో మరమ్మతులు మొదలవుతాయి. 'కాళేశ్వరాన్ని గాలికి వదిలేయం. మేడిగడ్డ మరమ్మతులు చేపడుతాం' అని ముఖ్యమంత్రి గారి ఈ ప్రకటన కలిపి ఈ వార్తా కథనాన్ని చదువుకోవాలి. వచ్చే ఏడాది వరకు ఎందుకు ఆగాలి? అనే ప్రశ్నకు జవాబు.. పోలవరం డ్యాం నిర్మాణం పూర్తి కావాలి, డ్యాంలో నీటిని నిల్వ చేసుకోవాలి, గోదావరి డెల్టా ఆయకట్టు కింద ఉన్న భూములకు రెండు పంటలకు నికరంగా నీరందాలి. మరి పోలవరం డ్యాం పూర్తయ్యేదెన్నడు? ఈ ప్రశ్నను గూగుల్ వారి 'జెమిని ఏఐ' టూల్‌ను అడిగాను. ఈ కృత్రిమ మేధ నన్ను ఏపీ సీఎం చంద్రబాబునాయుడు 2024 నవంబర్ 5న జరిపిన పోలవరం ప్రాజెక్టు సమీక్షా సమావేశానికి తీసుకువెళ్లింది. 'ది హిందూ' దినపత్రికలో ఆనాటి సమావేశం ఫోటో సహా అచ్చైన వార్తను ఉటంకించింది. ఆనాటి సమీక్షా సమావేశంలో చంద్రబాబు పోలవరం డ్యాం పూర్తి చేయడానికి స్పష్టమైన టైంలైన్‌ను నిర్దేశించినట్టుగా తెలుస్తున్నది. దాని ప్రకారం డిసెంబర్ 2027 నాటికి డ్యాం నిర్మాణం పూర్తి కావాలి. మార్చి 2028లో ప్రాజెక్టును కమిషన్ చేయడానికి సిద్ధం చేయాలి. సరే.. పోలవరం పూర్తి కావడానికి, మేడిగడ్డ మరమ్మతులకు ఏమిటి సంబంధం? అనే ప్రశ్న వచ్చే అవకాశం ఉంటుందని నాకు తెలుసు. దానికి కొంత పరిశోధన చేస్తే 'జెమినై కృత్రిమ మేధ' నన్ను 'ధవళేశ్వరం బ్యారేజి'పై వికీపీడియా పేజీ దాకా తీసుకువెళ్లింది. మరమ్మతులపై ఎన్‌డీఎస్‌ఏ సిఫారసులు :ఈ పేజీలో ఏమున్నదో తెలుసుకునే ముందు మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ కోసం ఎన్‌డీఎస్‌ఏ ఏమి సిఫారసులు చేసిందో తెలుసుకుందాం. మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు మొదట నిపుణులతో సమగ్రమైన భూభౌతిక పరీక్షలు జరిపి, ఆ పరీక్షల ఫలితాల ఆధారంగా డిజైన్లు రూపొందించి, వాటి ఆధారంగా బ్యారేజీ పునరుద్ధరణ పనులు పూర్తిచేయాలని ఎన్‌డీఎస్‌ఏ సిఫారసు చేసి రెండేండ్లు గడిచాయి. పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ వారి చేత బ్యారేజీ వద్ద భూభౌతిక పరీక్షలు జరిపించాలని చాలాకాలం కిందనే నిర్ణయం జరిగినట్టు వార్తలు కూడా వచ్చాయి. కానీ పరీక్షలు మాత్రం చేపట్టిన జాడ లేదు. అయితే, ఆంధ్రజ్యోతి ప్రచురించిన వార్తా కథనం (24-02-2026) ప్రకారం భూభౌతిక పరీక్షల నివేదికలను డిజైన్లను రూపొందించడానికి ఎంపిక చేసిన ముంబై సంస్థ 'ఆఫ్రీ ఇండియా' వారికి అప్పజెప్పాలి. వారు ఈ నివేదికలను విశ్లేషించి తగిన విధంగా డిజైన్లను రూపొందించాలి. ఈ డిజైన్లను ఆమోదం కోసం కేంద్ర జల సంఘానికి పంపించాలి. ఆ తర్వాతనే బ్యారేజీలను నిర్మించిన ఏజెన్సీలు మరమ్మతులు చేపడతాయి. అయితే, ఈ మరమ్మతులు ప్రభుత్వ ఖర్చుతోనా? లేక ఏజెన్సీలే భరిస్తాయా అనే వివాదం ఇంకా ఒక కొలిక్కి రావలసి ఉన్నది. మేడిగడ్డ మరమ్మతులకు సుమారు రూ.500 కోట్లు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో లీకేజీలను అరికట్టడానికి సుమారు రూ.100 కోట్లు అవుతుందని ప్రాథమిక అంచనా.ధవళేశ్వరం బ్యారేజీ వికీపీడియా పేజీని ఇప్పటికీ చూడవచ్చు. వాళ్లకు ఎంత స్పష్టత ఉందో చూడండి. 2022-23 రబీ సీజన్‌లో, పోలవరం జలాశయంలో ముందస్తుగా తగినంత నీటిని నిల్వ చేయకపోవడం వల్ల గోదావరి డెల్టా కాలువలకు తగినంత నీరు సరఫరా చేయడం సాధ్యం కాలేదు. సాధారణంగా వేసవి కాలంలో గోదావరి నదిలో లభించే సహజ ప్రవాహాలను మేడిగడ్డ, సమ్మక్క సాగర్ రిజర్వాయర్లలో నిల్వ చేస్తున్నారు. ఈ నీరు గతంలో గోదావరి డెల్టాలో వినియోగానికి అందుబాటులో ఉండేది. రబీ సీజన్‌లో మొత్తం డెల్టా సాగు విస్తీర్ణానికి నీటిని సరఫరా చేయడానికి పోలవరం రిజర్వాయర్‌లో కనీసం 60 టీఎంసీల నీటి నిల్వ లేదా పోలవరం ప్రాజెక్టు ఎగువన కాఫర్ డ్యాంకు చెందిన సురక్షిత మట్టం వరకైనా నీరు నింపడం అవసరమని వారికి నిశ్చితంగా తెలుసు. రబీ పంట కాలానికి గోదావరి డెల్టాకు రావలసిన గోదావరి ప్రవాహం తెలంగాణలో మేడిగడ్డ బ్యారేజీలో, సమ్మక్క బ్యారేజీలో నీటిని ఆపుకుంటున్నందు వలన రబీ పంట కాలానికి గోదావరి డెల్టాకు నీటి సరఫరా కష్టం అవుతున్నది. కనుక పోలవరం డ్యాంలో నీటి నిల్వ తప్పనిసరి అని ఆ పేరాలో రాసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి నదిపై శ్రీరాంసాగర్, ధవళేశ్వరం బ్యారేజీ మధ్యన 600 కిలోమీటర్ల పొడవునా తెలంగాణలో మరే ఆనకట్ట/బ్యారేజీ నిర్మించకపోవడానికి కారణం..నిరాటంకంగా గోదావరి ప్రవాహాలు ధవళేశ్వరం బ్యారేజీకి, అక్కడి నుంచి కాలువల ద్వారా గోదావరి డెల్టా ఆయకట్టుకు నీరు తరలిపోవాలి. ఆ ఆకాంక్షల నుండే ఈ పాట పుట్టింది. 'గలగలా గోదారి కదలిపోతుంటేను బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను బంగారు పంటలే పండుతాయి మురిపాల ముత్యాలు దొరలుతాయి' తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యమ నాయకుడు కేసీఆర్ పాలనా పగ్గాలు చేపట్టారు. నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించారు. జల సంకల్పం తీసుకొని అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. నెర్రెలు వారిన నేలలకు గోదావరి జలాలను పారించారు. సమైక్య పాలనలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ నీటిపారుదల రంగాన్ని మహోన్నతంగా తీర్చిదిద్దారు. అపర భగీరథుడిగా రైతుల కన్నీళ్లు తుడిచి, కాలువల్లోకి నీళ్లు ప్రవహింపజేశారు. ఆంధ్రా జల దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, తెలంగాణ హక్కులను పరిరక్షించారు. కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లలో గోదావరి నదిపై 7 బ్యారేజీలను నిర్మించింది. తెలంగాణకు స్వర్ణయుగంగా నిలిచిన కేసీఆర్ పాలనలో బ్యారేజీల నిర్మాణం శరవేగంగా పూర్తి చేసుకొని రికార్డులు సృష్టించింది. నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుంచి సీతమ్మసాగర్ బ్యారేజి వరకు గోదావరి నది పొడవు సుమారు 500 కి.మీ. అందులో ఈ బ్యారేజీల కారణంగా 312 కి.మీ. పొడవునా 365 రోజులూ నీరు నిలువ ఉంటుంది. గోదావరి నదిపై 190.39 టీఎంసీల నిల్వ సాధ్యపడుతున్నది. గోదావరి నది సజీవం అవుతున్నందున ఉత్తర తెలంగాణ రూపురేఖలు మారబోతున్నాయి. గోదావరి పరీవాహక ప్రాంతంలో వ్యవసాయ, మత్స్య, టూరిజం, జల రవాణా వంటి రంగాల్లో అనూహ్యమైన ఆర్థిక ప్రగతి జరుగనున్నది. బయోడైవర్సిటీ పెంపొందనున్నది. ఇవిగాక ఆదిలాబాద్ జిల్లాలో పెన్‌గంగ నదిపై చనాక-కొరాట బ్యారేజీ (1.50 టీఎంసీ) కూడా నిర్మించింది. అంటే గడచిన పదేండ్లలో గోదావరి బేసిన్‌లో 8 బ్యారేజీల నిర్మాణం జరిగింది. డెల్టా రైతుల మితిమీరిన నీటి వినియోగం: గోదావరి, కృష్ణా డెల్టా రైతులు ఇంకా ఒక టీఎంసీకి సాగు చేస్తున్న భూమి 3 వేల ఎకరాలు మాత్రమే. నిజానికి ఒక టీఎంసీకి 10 వేల ఎకరాల్లో వరి కూడా సాగుబడి సాధ్యమవుతుంది. తెలంగాణలో శ్రీరాంసాగర్, నిజాంసాగర్, నాగార్జునసాగర్ ఆయకట్టులో వారబందీ, కింద నుండి పైకి నీటి సరఫరా పద్ధతులు అమలు చేసి ఒక టీఎంసీకి 10 నుండి 13 వేల ఎకరాల సాగుబడిని రైతులు సాధించారు. ఆంధ్రాలో ఇంకా వరిసాగుకు డ్యూటీ ఒక టీఎంసీకి 3, 000 ఎకరాలు మాత్రమే అమల్లో ఉన్నది.ఇది విలువైన నీటిని దారుణంగా వృథా చేయడమే కాదు, నేరపూరితం కూడా. గోదావరి డెల్టాకు ఆయకట్టుకు 225 టీఎంసీల కేటాయింపులు ఉంటే వారు ఏటా 300350 టీఎంసీల జలాలను మళ్లించుకుంటారు. ఈ జల దోపిడీకి అలవాటుపడిన వలసవాదులు తెలంగాణలో గోదావరిపై బ్యారేజీల నిర్మాణాన్ని, తద్వారా వ్యవసాయ రంగంలో సాధించిన ఈ అభివృద్ధిని సహించలేకున్నారు. గతంలో రబీలో పుష్కలంగా అందే గోదావరి నీరు ఈ బ్యారేజీల కారణంగా అందకుండా పోయిందని వారి బాధ. పోలవరం నిర్మాణం పూర్తయి, నీటి నిల్వ సాధ్యం అయ్యేదాకా వారికి రబీ పంట కాలానికి నీరు అందే పరిస్థితి ఉండదు. అందుకే మేడిగడ్డ బ్యారేజీలో వరదలు లేని సమయంలో మూడు పిల్లర్లు కుంగాయి. అది ప్రమాదకర కట్టడాల జాబితాలోకి చేరింది. బ్యారేజి గేట్లను బార్లా తెరిచేశారు. ఇక సమ్మక్క బ్యారేజీలో ఛత్తీస్‌గఢ్ అభ్యంతరాలను చెప్పి పూర్తిస్థాయి నీటిమట్టం 83 మీటర్ల వరకు నింపడం లేదు. ఇప్పుడు రెండు బ్యారేజీల గేట్లు తెరిచే ఉంటున్నాయి. గోదావరి నీరు నిరాఘాటంగా కిందకు ప్రవహిస్తూనే ఉన్నది. అంటే పోలవరం డ్యాం పూర్తయి, నీటి నిల్వ సాధ్యం అయ్యేదాకా మేడిగడ్డ పునరుద్ధరణ కానే కాదని రూఢీ అవుతున్నది. ఆంధ్రజ్యోతి వార్తా కథనం (23-02-2026) దానిని ధృవీకరించింది.

# ప్రజల బతుకులపై గాంధీ అభివృద్ధి సరోవర్ బండ

(పల్లె వెలుగు దినపత్రిక):

ఆధునిక నగరీకరణ ప్రకియలో అభివృద్ధి, మానవీయ విలువల మధ్య సమతుల్యత అనేది నిరంతరం చర్చనీయాంశంగా మారుతున్నది. తెలంగాణ ప్రభుత్వం ఆర్భాటంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, దాని అంతర్భాగమైన గాంధీ సరోవర్ నిర్మాణం ఈ చర్చను మరోసారి తెరపైకి తెచ్చాయి. చారిత్రక పాధాన్యం కలిగిన బాపూఘాట్ వద్ద ప్రపంచంలోనే ఎత్తయిన గాంధీ విగ్రహాన్ని నెలకొల్పడం, నదీ తీరాన్ని వాణిజ్య కేంద్రంగా మార్చడమే లక్ష్యాలు అంటూ చేపట్టిన ఈ ప్రాజెక్టు, స్థానిక నివాసితుల, ముఖ్యంగా లంగర్‌హౌస్ సమీపంలోని మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. ఒక ఇల్లు అనేది కేవలం ఇటుకలు, సిమెంట్‌తో కూడిన నిర్మాణం కాదని, అది దశాబ్దాల జ్ఞాపకాలు, భావోద్వేగాలు, సామాజిక అనుబంధాల సంగమమని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాజిక విచ్ఛిన్నం ద్వారా నిర్మితమయ్యే స్మారక చిహ్నాలు అసలైన అభివృద్ధిని ప్రతిబింబిస్తాయా అనే నైతిక పశ్న ఇక్కడ ఉద్భవిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం మూసీ నదిని శుద్ధి చేసి, దానిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ ప్రాజెక్ట్ సుమారు 55 కిలోమీటర్ల పొడవునా జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు విస్తరించి ఉన్నది. దీనిని నిర్వహించడానికి ప్రభుత్వం 'మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్ డీసీఎల్) అనే ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసింది. ప్రాజెక్ట్ మొదటి దశలో 21 కిలోమీటర్ల మేర పనులు చేపట్టాలని నిర్ణయించింది. మొదటి దశను (ఫేజ్-1) రెండు ప్రధాన భాగాలుగా విభజించింది. మొదటి దశలో భాగంగా హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్ల వరకు పనులు చేపడుతున్నారు. కిస్మత్‌పూర్, హైదర్‌గూడ, బండ్లగూడ జాగీర్ తదితర ప్రాంతాలు ఉన్నాయి. రెండో దశలో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్ల మేర పనులు చేపడుతుండగా, ఇందులో ప్రధానంగా గండిపేట, నార్సింగి, మంచిరేవుల ప్రాంతాలు ఉన్నాయి. ఈ మొత్తం జోన్-1 విస్తీర్ణంలో 21.0 కి.మీ వరకు రాజేంద్రనగర్, గండిపేట మండలాలు ప్రభావితమవుతున్నాయి.గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ మూసీ, ఈసా నదుల సంగమ ప్రాంతమైన బాపూఘాట్ వద్ద ప్రతిపాదించారు. 1948 ఫిబ్రవరిలో గాంధీ చితాభస్మాన్ని ఈ సంగమ ప్రాంతంలోనే నిమజ్జనం చేశారు. దీనివల్ల ఈ ప్రాంతానికి అత్యంత చారిత్రక ప్రాధాన్యత ఉన్నది. ఇక్కడ ప్రపంచంలోనే ఎత్తయిన గాంధీ విగ్రహం, గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ, శాంతి విగ్రహ మ్యూజియం, హ్యాండ్లూమ్ ప్రమోషన్ హబ్, నాలెడ్జ్ సెంటర్, మెడిటేషన్ విలేజ్, గేట్‌వే ఆఫ్ హైదరాబాద్, ఐకానిక్ టవర్ నిర్మాణాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్పున్నది. కానీ ఇది బడా



వాణిజ్యవేత్తల ప్రయోజనాల కోసం రూపొందించారని నిరసనకారులు, భూములు కోల్పోతున్న రైతులు ఆరోపిస్తున్నారు. లక్షల కోట్ల రూపాయల విదేశీ రుణాలతో నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టులో వందల ఎకరాల వాణిజ్య వీధులను ఏర్పాటు చేయడం వెనుక కార్పొరేట్ శక్తుల హస్తం ఉన్నదని విమర్శలు చేస్తున్నారు. ప్రాజెక్ట్ అమలు కోసం ప్రభుత్వం భారీ స్థాయిలో భూసేకరణకు పూనుకున్నది. 2026 ఫిబ్రవరి 10న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, నది గరిష్ట వరద మట్టం నుంచి ఇరువైపులా 50 మీటర్ల మేర బఫర్ జోన్‌ను ప్రభుత్వం గుర్తించింది. భూసేకరణ ప్రకియలో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యే అవకాశం ఉన్నది. ఒక అధికారిక అంచనా ప్రకారం సుమారు 55 కిలోమీటర్ల పొడవునా 3,279 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా, 10,017 ఆస్తులు ప్రభావితమవుతాయి.

# భీమటం మండలంలో జరిగిన దళిత యువకుల మరణంపై విచారణ చేపట్టాలి

బద్వేల్ ఫిబ్రవరి 24( పల్లె వెలుగు)



వైఎస్ఆర్ కడప జిల్లా. పోరుమామిళ్ల మండలంలో ఏపీ ఎమ్మార్పీఎస్ కడప జిల్లా అధికార ప్రతినిధి గంగిపోగు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరివిగింది. ఈ ప్రెస్ మీట్ కు ఈ ప్రెస్ మీట్ కు ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఊచూరుపాటి బ్రహ్మయ్య. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హత్యకు గురైన ఇద్దరు దళితుల కుటుంబాలను పరమర్శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం లో ఇద్దరు యువకులను ఈనెల 5వ తేదీన చంపి కాలువలో పడేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ముక్కుపచ్చలారని ఇద్దరు మాదిగ కులానికి చెందిన యువకులు మృతి చెందితే పాలకవర్గం గానీ ప్రతిపక్ష పార్టీ గానీ ఆ కుటుంబాన్ని సందర్శించిన పాపాన పోలేదు అన్నారు. మాదిగ కులానికి చెందిన వ్యక్తులు మనుషులు కాదా. అగ్రకులాలకు చెందిన వారు మనుషులేనా దేశంలో అందరికీ ఒకే న్యాయం ఉండాలి కదా. అలాంటప్పుడు అగ్రకులాల వారు చనిపోతే ఆ కుటుంబానికి ఒక కోటి రూపాయలు డబ్బులు. ఐదు ఎకరాల భూమి. ఆ కుటుంబంలో ఉద్యోగం కల్పిస్తున్నారు. మరి మాదిగ కులానికి చెందిన వ్యక్తులను ఇద్దరిని చంపితే పట్టించుకున్న పాపాన పోలేదు. పోలీసు వ్యవస్థ కూడా చంపిన వారి పైన నామమాత్రపు కేసు ఫైల్ చేసి కేసు తప్పు త్రోవ పట్టిస్తున్నారు అని ఆయన ఎద్దేవా చేశారు. నిన్న కాశినాయన మండలం కందుల దిలీప్ అనే యువకుడు పైన ప్రేమ అనే అనుమానంతో దిలీప్ చేతనే పెట్రోల్ తెప్పించుకొని ఆ పెట్రోలే దిలీప్ పైనపోసి నిప్పు అంటించారు . ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో ఎక్కువైపోతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం చర్య తీసుకొని నిందితులపైన కఠినమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేస్తారని ఆశిస్తూ. లేనిపక్షంలో ఏపీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఊచూరుపాటి బ్రహ్మయ్య. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు. కడప జిల్లా అధ్యక్షులు తప్పెట శివ య్య. కడప జిల్లా అధికార ప్రతినిధి గంగిపోగు శ్రీనివాసులు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండే పోగు విజయభాస్కర్. కే వెంకటసుబ్బయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు మునయ్య. ముల్లపాటి పిచ్చయ్య. ప్రసాదు. తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణ కేంద్రంలో ఆకస్మిక వాహన తనిఖీలు



అక్రమ రవాణా ,అసాంఘిక కార్యకలాపాల కట్టడికి తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించిన రెండవ పట్టణ ఇన్స్పెక్టర్.





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నిషేధిత వస్తువులు అక్రమ రవాణా జరగకుండా మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడంలో భాగంగా ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ అశ్రర్ భాషా వారి సిబ్బంది సహాయంతో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు మోటార్ సైకిల్ లను, కార్లు మరియు ఆటోలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా నిషేధిత వస్తువులు అక్రమ రవాణా చేసిన లేదా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# మోహన్‌బాబు యూనివర్సిటీలో విద్యార్థిని ఆత్మహత్య

అమరావతి : పల్లె వెలుగు



తిరుపతిలో సీనియర్ సినీనటుడు మంచు మోహన్ బాబు నిర్వహిస్తున్నఎంబియు యూనివర్సిటీలో బీటెక్ డేటా సైన్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని భువన (22) ఆత్మహత్య ఘటన కలకలం రేపింది. తిరుమల పట్టణంలోని సాయితేజ ప్రైవేట్ లేడీస్ హాస్టల్‌లో ఉంటున్న ఆమె, సోమవారం రాత్రి తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం ఉదయం గమనించిన హాస్టల్ సిబ్బంది వెంటనే ఆమెను నారావారిపల్లి హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతురాలు పుంగనూరు నియోజకవర్గంలోని మంగళంకు చెందిన విద్యార్థి అని పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ తెలిపారు. విద్యార్థిని ఆత్మహత్యకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. ఘటనపై విద్యార్థిని తల్లిదండ్రులకు హాస్టల్ యాజమాన్యం ఆలస్యంగా సమాచారం అందించడం మరింత వివాదాస్పదంగా మారింది. హాస్టల్ వద్ద తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. తమ కూతురి ఆత్మహత్యపై న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంబీయూలో జరుగుతున్న అరాచకాలపై ప్రభుత్వం స్పందించాలంటూ విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రూయ మార్చురికి తరలించారు. ఇటీవలే ఎంబీకే యూనివర్సిటీ నిర్వాహకుడు మోహన్ బాబుపై స్టూడెంట్ యూనియన్ లీడర్స్ కిడ్నాప్ కేసు నమోదు కావడం వివాదస్పదం కావడం గమనార్హం. విద్యార్థిని ఆత్మహత్యపై ఆమె తండ్రి సురేందర్ రెడ్డి స్పందించారు. తన కుమార్తె ఎందుకు బలవన్మరణానికి పాల్పడిందో తెలియడం లేదని.. రూ.17 లక్షల ప్యాకేజ్ తో ఉద్యోగం వచ్చిందని, తమ కష్టాలు తీరుతాయని అనే ఆనందంలో ఉండగా ఇలాంటి విషాద ఘటన జరిగిందని కన్నీరుమున్నీరయ్యారు. తనకు ఇద్దరు కుమార్తెలున్నారని వారిలో మొదటి కుమార్తె భువన కాగా .. రెండో అమ్మాయి హర్షిత అని ఆమె కూడా అదే కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతోందని మృతురాలి తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు.

# గాలివాన బీభత్సం -ఈదురుగాలులతో కూడిన వర్షం

పల్లె వెలుగు



ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో సోమవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఉట్నూర్ మండలంలో చేతికొచ్చిన జొన్న, మొక్కజొన్న నేలకొరిగాయి. మామిడి తోటలో పిందెలు రాలాయి. గాలివాన బీభత్సం.. ఈదురుగాలులతో కూడిన వర్షం. లోతట్టు ప్రాంతాలు జలమయం నేలకొరిగిన పంటలు.. తోటల్లో రాలిన పిందెలు విరిగిన భారీ వృక్షం.. నిలిచిన రాకపోకలు. విద్యుత్ సరఫరాకు అంతరాయం. పరిహారం అందించాలని రైతుల వేడుకోలు. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో సోమవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఉట్నూర్ మండలంలో చేతికొచ్చిన జొన్న, మొక్కజొన్న నేలకొరిగాయి. మామిడి తోటలో పిందెలు రాలాయి. ఇంద్రవెల్లి మండలంలోని మండలంలోని ధనోరా(బీ), ఇన్‌కర్‌గూడ, దేవాపూర్, ముత్నూర్, గౌరాపూర్, దోడంద, గట్టేపల్లి గ్రామాల్లో మొక్కజొన్న, గోధుమ పంటలకు నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన పంటలు నెలకొరిగాయి. ఖానాపూర్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రోడ్లపైనే వర్షపు నీరు నిలిచింది. దీంతో ప్రజలు, చిరు వ్యాపారులు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. తాంసి మండలంలోని పొన్నారి అంతర్రాష్ట్ర రహదారిపై భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో గంటపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తాంసి పోలీసులు జేసీబీతో సహాయక చర్యలు చేపట్టి వృక్షాన్ని తొలగించడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పాయి. వృక్షం నేలకొరిగి మరోవైపు విద్యుత్ తీగలు తెగిపోయి పొన్నారిలో సుమారు నాలుగు గంటలపాటు కరెంటు లేకపోవడంతో ప్రజలు చీకట్లో ఇబ్బందులు పడ్డారు. భైంసాలో వారసంత అస్తవ్యస్తమైంది. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గాంధీగంజ్‌లోకి శనగ కొనుగోలుకు తీసుకొచ్చిన రైతులు చేతికొచ్చిన పంటను కాపాడుకునేందు ఇబ్బందులు పడ్డారు. పంట నష్టాన్ని అధికారులు గాలివానకు శబరిమాత ఆలయ సమీప విద్యుత్ స్తంభం నేలకొరిగింది. విద్యుత్ తీగలు తెగిపోయాయి. గ్రామస్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేయడంతో ప్రమాదం తప్పింది. పాఠశాల కూడా దగ్గరగా ఉండడంతో సెలవు సమయం కావడంతో పిల్లలకు కూడా ప్రమాదం తప్పినట్లయింది. ఇళ్లపై రేకులు, పాత పెంకుటిళ్ల గోడలు కూలాయి.

# హెచ్.పి.వి టీకా ఉపయోగమేనా





బద్వేల్ ఫిబ్రవరి 24( పల్లె వెలుగు)

దేశంలోని పలు రాష్ట్రాలు బాలికలకు ఉచిత హెచ్.పి.వి టీకా కార్యక్రమాలను ప్రారంభి స్తున్నాయి. తెలంగాణలో లక్షల డోసులు సమీకరించి 14-15 ఏళ్ల బాలికలకు అందించనున్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలను విస్తరించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పంజాబ్, సిక్కిం ఇప్పటికే పాఠశాలల ద్వారా టీకా అమలు చేస్తున్న రాష్ట్రాలు. ఢిల్లీ కూడా ఉచిత టీకా ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం జాతీయ టీకా కార్యక్రమంలో హెచ్.పి.వి ని చేర్చే దిశగా అడుగులు వేస్తోంది. సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) భారాన్ని తగ్గించాలన్న ఉద్దేశం మంచి లక్ష్యంతో కూడుకున్నదనడంలో ఎలాంటి సందేహం లేదు. గ్లోబోకాన్ 2020 అంచనాల ప్రకారం దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 1.23 లక్షల కొత్త కేసులు, 77 వేల వరకు మరణాలు నమోదవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆలస్యంగా గుర్తించడం వల్ల పరిస్థితి మరింత తీవ్రమవుతోంది. కాబట్టి నిరోధక చర్యలు అవసరమే. సర్వైకల్ క్యాన్సర్ ఎలా వస్తుంది? ఈ వ్యాధికి ప్రధాన కారణం హెచ్.పి.వి వైరస్. ముఖ్యంగా 16, 18 రకాలు అధిక శాతం కేసులకు కారణం. వైరస్ సోకిన వెంటనే క్యాన్సర్ రాదు. చాలామందిలో అది తగ్గిపోతుంది. కానీ కొందరిలో 10-20 సంవత్సరాల పాటు కణాల్లో మెల్లగా మార్పులు జరిగి చివరకు క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంటుంది. ఈ మధ్య దశలో గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చు. టీకా ఒక్కటే పరిష్కారమా? హెచ్.పి.వి టీకా ప్రధాన హై-రిస్క్ రకాలపై రక్షణనిస్తుంది. ప్రీ-క్యాన్సరస్ దశలు తగ్గుతున్నాయని అంతర్జాతీయ అధ్యయనాలు చూపించాయి. కానీ ఇది 100 శాతం రక్షణ కాదు. అన్ని రకాల వైరస్‌లపై రక్షణ లేదు. ఇప్పటికే వైరస్ సోకిన వారికి ఇది చికిత్స కాదు. టీకా తీసుకున్నప్పటికీ భవిష్యత్తులో స్క్రీనింగ్ అవసరం అలాగే ఉంటుంది. ఈ పరిమితిని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. స్క్రీనింగ్ ముఖ్యం..సర్వైకల్ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడానికి వి.ఐ.ఎ (విజువల్ ఇన్‌స్పెక్షన్ విత్ అసెటిక్ యాసిడ్) వంటి సులభ పరీక్షలు ఉన్నాయి. తక్కువ ఖర్చుతో, గ్రామీణ స్థాయిలో కూడా చేయగలిగే పరీక్ష ఇది. పాప్‌స్మియర్ మరో పద్ధతి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఓ) కూడా టీకాతో పాటు స్క్రీనింగ్‌కు సమానంగా ప్రాముఖ్యతనిస్తోంది. టీకా ఉన్నదికదా అని స్క్రీనింగ్‌ను విస్మరించడం ప్రమాదకరం. ఏ టీకా? ఎందుకు? హెచ్.పి.వి కి అనేక రకాలున్నాయి. బైవాలెంట్, క్వాడ్రివాలెంట్, నోనావాలెంట్ అనే రకాల టీకాలు ఉన్నాయి. కొన్ని రెండు రకాలపై, కొన్ని నాలుగు లేదా తొమ్మిది రకాలపై రక్షణ ఇస్తాయి. ఖర్చు కూడా వాటి ప్రకారం మారుతుంది. ప్రభుత్వాలు ఏ టీకా ఎంపిక చేస్తున్నాయి? ఎందుకు ఆ ఎంపిక ఖర్చు-ప్రయోజన లెక్కలు ఏమిటి? ప్రజలకు తెలియాలి. ప్రజారోగ్యంలో పారదర్శకతే విశ్వాసానికి పునాది. ఖర్చు వివాదం ప్రైవేట్ రంగంలో ఒక్క డోసుకు వేల రూపాయలు ఖర్చవుతుంది. బల్క్ కొనుగోలు వల్ల ధర తగ్గినా, నిల్వ, రవాణా, శిక్షణ, పర్యవేక్షణఉఅన్నీ కలిపి ఇది పెద్ద వ్యయం. ప్రతి సంవత్సరం అదే వయస్సుగల బాలికలకు ఇవ్వాలి. ఇది ఒకసారి చేసే కార్యక్రమం కాదు. దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక అవసరం. ఇదే సమయంలో ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5 ప్రకారం మహిళలలో అనీమియా 50 శాతం దాటింది. గ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ కవరేజ్ పరిమితంగా ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బలోపేతం కావాలి. ఈ నేపథ్యంలో ఖర్చు-ప్రాధాన్యతల సమతుల్యం ఎలా కుదిరిందనే ప్రశ్న సహజమే. టీకా దీర్ఘకాల పెట్టుబడి అయితే, స్క్రీనింగ్ తక్షణ ప్రాణరక్షణ చర్య. గత పాఠం..2009లో గిరిజన ప్రాంతాల్లో అమలు చేసిన హెచ్.పి.వి ప్రాజెక్ట్ వివాదానికి దారితీసింది. మరణాలకు టీకాతో ప్రత్యక్ష సంబంధం నిర్ధారించలేదని అధికారిక నివేదికలు చెప్పినా, అనుమతి ప్రక్రియలో లోపాలున్నాయని విమర్శలు వచ్చాయి. మహిళా సంఘాలు నైతిక ప్రశ్నలు లేవనెత్తాయి. ఆ సంఘటన ప్రజల్లో అనుమానాన్ని పెంచింది. ఇప్పుడు చేపడుతున్న కార్యక్రమాల్లో పూర్తి సమాచారం, బలమైన సమ్మతి ప్రక్రియ, స్వతంత్ర పర్యవేక్షణ అవసరం. హెచ్.పి.వి టీకా అవసరం ఉండవచ్చు. అపోహలు వ్యాప్తి చేయడం సరైంది కాదు. కానీ ప్రశ్నలు అడగడం కూడా తప్పు కాదు. టీకా ఒక సాధనం మాత్రమే. స్క్రీనింగ్, అవగాహన, పోషకాహారం, ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడండవంటివన్నీ కలిసి నడిస్తేనే సర్వైకల్ క్యాన్సర్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రజారోగ్యంలో విశ్వాసం బలవంతపు ప్రచారంతో రాదు. నిజమైన సమాచారం, స్పష్టమైన ఖర్చు లెక్కలు, పారదర్శక అమలుఉఇవే దీర్ఘకాల విజయానికి పునాది. ప్రశ్నించడం వ్యతిరేకత కాదు. సమాధానం ఇవ్వడం బాధ్యత. అదే ప్రజాస్వామ్య ఆరోగ్య సంస్కృతి.


# హిందూపురం జిల్లా అదనపు కోర్టుకు బాంబు బెదిరింపు

హిందూపురం (అనంతపురం) :



హిందూపురం జిల్లా అదనపు కోర్టుకు బాంబు బెదిరింపు కలకలం రేపింది. మంగళవారం ఉదయం 11:55 గంటలకి ఆర్ డి ఎక్స్ బాంబు పేలుతుందని ఎల్‌టిటిఈ ఉగ్రవాద సంస్థ పేరు మీద కోర్టు సిబ్బందికి మెయిల్ వచ్చింది. హిందూపురం కోర్టుకు బాంబు పెట్టామని మెయిల్ రావడంతో అప్రమత్తమైన జిల్లా ఏఓ హిందూపురం అదనపు జిల్లా జడ్జికి సమాచారం ఇచ్చారు. దీంతో స్థానిక కోర్టువారు వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కోర్టు ఆవరణకు చేరుకొని సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో బాంబు కనిపించకపోవడంతో ఆకతాయిలు చేసిన పనిగా నిర్ధారించారు. బాంబు బెదిరింపుతో రెండు గంటల పాటు కోర్టు సేవలు నిలిచిపోయాయి.

# గుండెలు పిండే వికృత నేరకాండ




పల్లె వెలుగు

అమెరికా న్యాయశాఖ జనవరి 30న ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల చేసిన నాటి నుంచి ఆ దేశంలోనూ యూరప్‌లోనూ తీవ్ర అలజడి చెలరేగింది. 30 లక్షల ఇ-మెయిల్ సంభాషణలు, లక్షకు పైగా ఫోటోలు, వేయికి పైగా వీడియో క్లిప్పింగులతో కూడిన ఈ పత్రాల విడుదలతో ఘోరమైన నేరస్త చర్యలు బయటపడ్డాయి. అయితే ఈ ఘోరాల పర్వం మొత్తం ఎప్‌స్టీన్ పాత్ర చుట్టూనే తిప్పుతూ తనే లక్ష్యంగా చర్చ సాగుతున్నది. అయితే ఎప్‌స్టీన్ అమానుష దురంతాలు అతనేదో వంటరి వ్యక్తిగా చేసినవి కాదని సుస్పష్టమవుతూనే వుంది. ఒక వ్యవస్థీకృత వాతావరణంలోనే ఇవన్నీ జరిగాయి. ఈ తప్పులు దశాబ్దాల పాటు సాగుతూ వచ్చాయి. మొదట్లో 2008లో వ్యక్తిగత స్థాయిలో చేస్తూ వచ్చిన ఆరోపణలు ఉన్నత స్థాయిలో వారి నేరస్థ చర్యలపై దర్యాప్తుగా మారింది. తర్వాత ఆయనను అరెస్టు చేయడం, 2019లో ఎప్‌స్టీన్ ఆత్మహత్య చేసుకున్నట్టు చెబుతున్నారు. 1980, 90లలో అతను స్త్రీలనూ బాలికలనూ రిక్రూట్ చేసుకోవడం మొదలు పెట్టాడు. ఎప్‌స్టీన్ తన చెల్లెళ్ల ఫోటోలు దొంగిలించి, ఆ విషయాన్ని బయటపెడితే చంపుతానని బెదిరించినట్టు ఒక నటి ఎఫ్‌బిఐ గూఢచారి సంస్థకు చెప్పారు. 1998లో అతను వర్జిన్ దీవులలో లిటిల్ సెయింట్ జేమ్స్ దీవిని కొనుగోలు చేశాడు. ఎప్‌స్టీన్ సెక్స్ దురంతాలలో ఇదే కేంద్ర బిందువుగా తయారైంది. అతనికి మసాజ్ సేవకురాలిగా మారనున్న మహిళ 2000 సంవత్సరంలోనే తాను సెక్స్ బానిసగా వున్నానని ప్రకటించింది. తప్పించిన తొలి విచారణ.. 14 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగిందన్న కథనాలు వచ్చాక 2005 మార్చిలో పామ్ బీచ్‌లో దర్యాప్తు ప్రారంభమైంది. వ్యభిచారాన్ని నడిపిస్తున్నారన్న అధికారిక ఆరోపణతో ఎప్‌స్టీన్‌ను 2006 జులైలో అరెస్టు చేశారు. ఒక మైనర్ బాలికను వ్యభిచారం చేయవలసిందిగా అడిగినట్టు అతను ఫ్లోరిడా కోర్టులో నేరం అంగీకరించాడు. తర్వాత ఎప్‌స్టీన్ 'ప్రేమ పూర్వక' అభ్యర్థన తర్వాత అమెరికా ప్రభుత్వ న్యాయవాది అలెగ్జాండర్ అకోస్టా ఆమోదించడంతో ప్రభుత్వ ఆరోపణల నుంచి తప్పించుకుని 18 నెలల శిక్షతో బయటపడ్డాడు. 2011లో వర్జీనియా గుఫ్రే (అంతకు ముందు పేరు వర్జీనియా రాబర్ట్స్)తి బహిరంగంగా బయటికొచ్చి ప్రిన్స్ ఆండ్రూతో వ్యభిచారం కోసం తనను పంపినట్టు బయటపెట్టింది. 2018 నవంబర్‌లో మియామి హెరాల్డ్ ప్రచురించిన సిరీస్‌లో 2008 నాటి అభ్యర్థన వివరాలు వెల్లడైనాయి. దాంతో ప్రజల దృష్టి, చట్టాల దృష్టి కూడా కేంద్రీకృతమైంది. 2019 జులై ఆరున ఎప్‌స్టీన్ న్యూయార్క్‌లో అరెస్టయ్యాడు. మైనర్లను వినియోగించి, జాతీయ మానవ అక్రమ రవాణా చట్టం కింద నేరాలు, కుట్రలకు పాల్పడినట్టు కేసు వేశారు. 2019 ఆగస్టు 10న జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో ఉరి తాడుకు వేలాడుతూ కనిపించాడు. దాన్ని ఆత్మహత్యగా నిర్ధారించారు. చనిపోయాక కూడా..ఎప్‌స్టీన్ మరణానంతరం కూడా దీనిపై తెరపడలేదు. 2021 డిసెంబర్‌లో ఎప్‌స్టీన్‌కు అతి సన్నిహిత సహచరుడు ఘిస్లానే మాక్స్‌వెల్‌కు మహిళల అక్రమ రవాణా నేరానికిగాను ఇరవై ఏళ్ల శిక్ష పడింది. సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత కోర్టు అతని క్లైంట్ల పేర్లు వారి వారి నిర్దిష్ట తప్పుల ఆరోపణలు లేకుండా ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదలకు ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలోనే వేయిమంది బాధితుల ఆరోపణలతో నిరసన ప్రజ్వరిల్లింది. ప్రజా స్ఫూర్తిగల పాత్రికేయులు, ఇతర విమర్శకుల తక్షణ పరిశోధనల ఫలితంగా అమెరికా కాంగ్రెస్ ఎప్‌స్టీన్ ఫైల్స్ పారదర్శకత చట్టాన్ని ఆమోదించవలసి వచ్చింది. ఫలితంగా మరింత లోతైన దర్యాప్తు కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఎప్‌స్టీన్ ఫైల్స్ ఇ-మెయిళ్లు, ఫోటోలు, వీడియో క్లిప్పులతో కూడిన భారీ భాండాగారంలో భాగం. అమెరికాలో శక్తివంతులైన అధికార శక్తుల ఆనుపానులన్నీ వాటిలో వున్నాయి. అలాగే అనేకమంది యూరోపియన్ దేశాల వారూ వున్నారు. కేవలం రాజకీయ నాయకులే కాదు. లారీ సమర్స్, పీటర్ మండేల్సన్ వంటి విధాన శిల్పులు, ప్రతిఫలం తీసుకునే మేధావులు, బిల్‌గేట్స్, ఎలన్‌మస్క్, రిచర్డ్ బ్రాన్సన్ వంటి బడా వ్యాపారులూ వున్నారు. ఇన్ని రకాలైన సెలబ్రిటీలతో ఎప్‌స్టీన్ నెట్‌వర్క్ పని చేసిందంటే నిజంగా బుర్ర తిరిగిపోతుంది. డోనాల్డ్ ట్రంప్ పేరే లక్ష సార్లకు పైగా వినిపిస్తుంది. నాకు అత్యంత సన్నిహిత మిత్రుడు అని ట్రంప్‌ను ఎప్‌స్టీన్ అభివర్ణిస్తాడు. ఇజ్రాయిల్‌తోనూ, ఇజ్రాయిల్ మాజీ ప్రధాని ఎహుద్ బరాక్‌తోనూ ఎప్‌స్టీన్‌కు భద్రతాపరంగా సున్నితమైన సంబంధాలున్నాయి. లక్షల సాక్ష్యాలు..ఎప్‌స్టీన్‌కు వున్న అత్యంత ఖరీదైన ఆస్తులలో ఒకటైన న్యూయార్క్ సౌధం నుంచి ఈ ఫైల్స్ పట్టుబడ్డాయి. చాలా పకడ్బందీ అయిన చోట వాటిని దాచిపెట్టారు. అయితే ఇప్పుడు న్యాయశాఖ ఆదేశాలతో వాటిని బయటపెట్టాక ఒక్కసారిగా కొంప మునిగినంతపనైంది. ఇంకా లక్షోపలక్షల సాక్ష్యాలు బయటకు రావలసి వుందనే అనుకుంటున్నారు. న్యాయశాఖకు సంబంధించిన కాంగ్రెస్ కమిటీ తన బహిరంగ విచారణలలో అమెరికా అటార్నీ జనరల్ పామ్ బొందీని, అలాగే ఎఫ్‌బిఐ డైరెక్టర్ కాశ్ పటేల్‌ను ప్రత్యేకంగా చీల్చి చెండాడింది. పారదర్శకతా చట్టం నిబంధనలు పాటించనందుకు తప్పు పట్టింది. కనుక ఈ మొత్తం విచారణ తీరుతెన్నులన్నింటినీ బట్టి చూస్తే కావాలని సాగదీసేందుకూ, దారుణ కృత్యాలనూ నేరపూరిత సంబంధాలనూ కప్పిపుచ్చేందుకూ ఉద్దేశపూర్వకంగానే ప్రయత్నం జరిగిందని స్పష్టమవుతుంది. అంతేగాక మొత్తం సత్యం బయటికి రాకుండా చేస్తున్నారనీ, కీలకమైన వ్యక్తిగత సమాచారాలు తొక్కిపడుతున్నారనీ కూడా స్పష్టమవుతుంది. సాక్ష్యాలను వెల్లడించే క్రమంలో బాధితుల వివరాలు చెప్పడంలో కూడా బలీయమైన శక్తివంతులైన వారి సంగతులు వెల్లడి కాకుండా ఎంపిక చేసుకున్నట్టు వ్యవహరిస్తున్నారనీ తెలిసిపోతుంది. ప్రధాన మీడియా ఎప్‌స్టీన్ పైనే కేంద్రీకరిస్తున్నది. ఆ విధంగా చేయడంలో ఉద్దేశం ఆయన ఘోర నేరాలకు పాల్పడ్డం వెనక వున్న వ్యవస్థీకృత రక్షణలను, ప్రోత్సాహాలను మరుగుపరుస్తున్నది.

# మార్పిడితో -కాలేయానికి ట్రాన్స్‌ప్లాంటేషన్ భరోసా

పల్లె వెలుగు

సాధారణంగా ఏదైనా ఒక శరీర భాగంలో కణాలు దెబ్బతింటే.. మళ్లీ అభివృద్ధి చేసుకోగల శక్తి ఆ అవయవాలకు ఉండదు. చర్మం తరువాత ఒక్క కాలేయానికి మాత్రమే ఆ సామర్థ్యం ఉంది. కాలేయంలో దాదాపు 70 శాతం దెబ్బతిన్నా.. తక్కిన భాగంతోనే తన విధులన్నిటినీ నిర్వహించగలుగుతుంది. అంతేకాదు, ఆ విధంగా దెబ్బతినడానికి కారణమైన అలవాట్లు, పరిస్థితులను మార్చుకోగలిగితే.. దెబ్బతిన్న భాగాన్ని కూడా తిరిగి ఆరోగ్యంగా మార్చుకునే శక్తి కాలేయానికి ఉంది. వ్యక్తి మరణించే వరకూ ఈ విధమైన పునరుత్పాదక శక్తి కలిగి ఉండటం కాలేయం గొప్పదనం. కాలేయం మనిషికి మంచి మిత్రుడు. తనకు నష్టం కలిగిస్తున్న అలవాట్లు, వ్యాధులను గుర్తించి సరిచేసుకోవడానికి ఎంతో అవకాశం ఇస్తుంది. అయితే కాలేయ కణాలు మొత్తం దెబ్బతిన్నప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా చేజారిపోతుంది. కాలేయానికి ఉన్న ప్రత్యేక శక్తి కూడా పనికి రాకుండా పోతుంది. కాలేయం రకరకాల వ్యాధుల వల్ల దెబ్బతింటుంది. వ్యాధులు, మద్యపానం వంటి అలవాట్ల వల్ల దెబ్బతిన్నా.. తొలిదశలో యథావిధిగా పనిచేస్తుంది. కానీ, వ్యాధులను నిర్లక్ష్యం చేసినా, నష్టం కలిగించే అలవాట్లను కొనసాగించినా.. లివర్ ఒక్కసారిగా కుప్పకూలిపోతుంది. కాలేయానికి వచ్చే వ్యాధులు..విపరీతమైన, దీర్ఘకాలపు మద్యపానం (నాలుగైదేండ్ల కన్నా ఎక్కువ), హెపటైటిస్ బి, సి వైరస్ ఇన్‌ఫెక్షన్ల వల్ల ఎక్కువ మందికి కాలేయ వ్యాధులు వస్తున్నాయి. ఈ కారణాల వల్ల మొదట కామెర్ల వ్యాధి సోకుతుంది. వ్యాధిని గుర్తించి వెంటనే చికిత్స చేయించుకోని పక్షంలో అది కాస్తా ముదిరి కాలేయం పనితీరు తీవ్రంగా దెబ్బతింటుంది. వీటిలో హెపటైటిస్ ఎ, ఇ వైరస్‌ల వల్ల వచ్చే కామెర్లు చాలా ప్రమాదకరం. దీనిలో హఠాత్తుగా కామెర్ల వ్యాధి సోకి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. కలుషితమైన నీళ్లు, తిండి వల్ల ఈ తీవ్రమైన హెపటైటిస్ ఎ, ఇ వైరస్‌లు శరీరంలోకి చేరుతుంటాయి. చాలాకాలంపాటు మితిమీరి మద్యపానం చేయటం వల్ల కాలేయం తీవ్రంగా దెబ్బతింటుంది. లివర్ సిరోసిస్ వ్యాధి వస్తుంది. ఊబకాయం కూడా కాలేయ వ్యాధులకు కారణం అవుతున్నది. ఫ్యాట్ సిరోసిస్ లేదా నాన్ ఆల్కహాలిక్ స్టియటోనాష్ ఏర్పడుతుంది. ప్రస్తుతం కాలేయ సమస్యలతో వస్తున్న వారిలో దాదాపు సగం మందిలో ఈ ఫ్యాట్ సిరోసిస్ వ్యాధే కనిపిస్తున్నది. ఫ్యాట్ సిరోసిస్ బి (చివరి), సి చైల్డ్ స్టేజ్‌లో కాలేయ కణాలు చాలా వరకు పనిచేయలేని స్థితికి చేరుకుంటాయి. పిల్లల్లో కనిపిస్తున్న కాలేయ వ్యాధులు చాలా వరకు పుట్టుకతో వస్తున్నవే. శరీర ధర్మక్రియలకు సంబంధించినవే! విల్సన్ డిసీజ్, బైల్ డకట్స్ లేకపోవటం, కణితుల లాంటి సమస్యలు కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ రకమైన సమస్యలు ఉన్న పిల్లలకు భవిష్యత్తులో కాలేయం పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకుంటుంది. వ్యాధులతో కాలేయం దెబ్బతినటం అత్యంత ప్రమాదకరమైన అనారోగ్య పరిస్థితిని సృష్టిస్తుంది. అయితే అది వ్యాధుల బారినపడకుండా జాగ్రత్త పడేందుకు అవకాశమూ ఉంది. కాలేయంలో తలత్తే సమస్యలను ముందుగానే గుర్తించగలిగితే శస్త్రచికిత్స అవసరం లేకుండా, కేవలం మందులతో వ్యాధిని నయం చేయవచ్చు. కానీ, నిర్లక్ష్యం చేస్తే మాత్రం ఊహించనంత వేగంగా పరిస్థితి చేజారే ప్రమాదం ఉంది. అయితే, కాలేయం అసాధారణ పని సామర్థ్యం కారణంగా వ్యాధులు సోకినాడ లక్షణాలు వెల్లడి కావటానికి పది నుంచి ఇరవై సంవత్సరాల సమయం కూడా పడుతుంది. సుదీర్ఘమైన ఈ సమయంలో కాలేయ కణాలు క్రమంగా మృతి చెందుతూ ఉంటాయి. దీంతో లివర్ స్కార్ (మచ్చలు లేదా సిరోసిస్) ఏర్పడుతుంటుంది. ఈ స్కార్ పూర్తిగా కాలేయాన్ని కప్పేసినప్పుడు రోగ లక్షణాలు స్పష్టంగా బయటపడతాయి. అప్పటికే వ్యాధి ముదిరిపోతుంది. కాలేయ క్యాన్సర్‌కు దారితీయగల ప్రమాదం ఉన్న (దీర్ఘకాల మద్యపానం, వైరస్ వ్యాధులు సోకినవారు, ఫ్యాటీలివర్ వ్యాధి ఉన్న వారు) ఈ లక్షణాలు పూర్తిగా బయటపడే దాకా వేచి ఉండకుండా ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. రక్తపరీక్ష, ఫైబ్రోస్కాన్ (ట్రాన్సియంట్ ఎలాస్టోగ్రఫీ) చేయించుకోవటం ద్వారా కాలేయ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించవచ్చు. వ్యాధుల వల్ల కాలేయానికి జరిగిన నష్టాన్ని బట్టి దాని తీవ్రతను మూడు స్థాయిలుగా గుర్తిస్తారు. వీటిని ఎ, బి, సి 'చైల్డ్ పగ్ స్టేజెస్' అంటారు. 'ఎ' చైల్డ్ స్థాయిలోనే డాక్టర్ వద్దకు రాగలిగితే మందులతో, అలవాట్లలో మార్పులతో చికిత్స చేసి పూర్తి సాధారణ పరిస్థితిని పునరుద్ధరించవచ్చు. మొదటి రెండు (ఎ, బి చైల్డ్ స్టేజెస్)స్థాయిల్లోనూ కాలేయం చాలా వరకు తిరిగి కోలుకోవడానికి అవకాశాలు ఉంటాయి. కాలేయం పరిస్థితి పూర్తిగా దిగజారిన దశతో పోలిస్తే ఈ మొదటి దశలో చికిత్సకు అయ్యే ఖర్చు కేవలం పది శాతాన్ని మించదని అంచనా. దురదృష్టవశాత్తు మనదేశంలో కాలేయ వ్యాధిగ్రస్తులలో అత్యధికులు 'బి' నుంచి 'సి' చైల్డ్ స్టేజీకి మారేక్రమంలో, 'సి' చివరి దశలో ఆస్పత్రులకు వస్తున్నారు. కాలేయ క్యాన్సర్ అంటే ఇదివరకు 90 శాతం మందికి మరణమే అనే భావన ఉండేది. కానీ, ఇప్పుడు పరిస్థితి మారింది. ఇందుకు అవసరమైన అత్యాధునిక శస్త్ర చికిత్స, సర్జరీలతో క్యాన్సర్ కణితులను విజయవంతంగా తొలగించటం సాధ్యమవుతున్నది. క్యాన్సర్ కణితి 3–5 సెం.మీ. వరకూ ఉంటే ఆర్‌ఎఫ్‌ఏ, టీఏసీఈ లాంటి సర్జరీయేతర చికిత్స చేస్తారు. వీరిలో 90 శాతం మంది కోలుకుంటారు. అయితే వీరికి రెండు, మూడేండ్లలో మళ్లీ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది. అందువల్ల క్రమం తప్పకుండా డాక్టర్‌కు చూపించుకుంటూ ఉండాలి. అవసరమైనపుడు ఆ చికిత్సలను కొనసాగించి క్యాన్సర్ కణితులను అదుపుచేస్తారు. 'బి' నుంచి తరువాతి స్థాయికి మారుతున్న స్థితిలో వచ్చిన వారికి, 'సి' చైల్డ్ స్థాయి పూర్తిగా ముదరని దశలో వచ్చిన వారికి కాలేయ మార్పిడి చేసి రక్షించవచ్చు. ఇటువంటి కేసులలో కాలేయ మార్పిడి సర్జరీలు 95 శాతం దాకా విజయవంతం అవుతున్నాయి. కాలేయ మార్పిడి.. ఇటీవలి సంవత్సరాలలో కాలేయ వ్యాధుల చికిత్స అత్యాధునికతను సంతరించుకుంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శక్తిమంతమైన మందులు, కచ్చితమైన శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ విజయవంతం అవుతుండటంతో కాలేయ వ్యాధుల నుంచి బయటపడగలం అన్న నమ్మకం



కలిగిస్తున్నాయి. వ్యాధుల వల్ల కాలేయం పూర్తిగా పనిచేయలేని స్థితికి చేరుకున్నప్పుడు వ్యక్తి ప్రాణాలను కాపాడేందుకు కాలేయ మార్పిడి ఒక్కటే మార్గం అవుతున్నది. ఈ ప్రక్రియలో దెబ్బతిన్న కాలేయాన్ని తీసివేసి, దాని స్థానంలో ఆరోగ్యకరమైన ఇంకో కాలేయాన్ని అమర్చుతారు. దీనిలో దాత నుంచి మొత్తం కాలేయాన్ని గానీ, కొంత భాగాన్ని గానీ సేకరించి అమరుస్తారు. చాలా సందర్భాలలో అవయవదానానికి అంగీకరించిన వ్యక్తి మృతి చెందిన వెంటనే సేకరించిన కాలేయంతోనే కాలేయ మార్పిడి సర్జరీలు చేస్తుంటారు. కొన్ని సందర్భాలలో సజీవులైన వారు కూడా దాతలుగా ఉంటున్నారు. రక్తం గ్రూపు కలిసిన కుటుంబ సభ్యులు, సమీప బంధువులు తమ ఆప్తులను రక్షించుకునేందుకు తమ కాలేయంలో నాలుగో వంతు భాగాన్ని దానం చేస్తున్నారు. ఈ విధంగా కాలేయంలో కొంత భాగాన్ని పంచుకున్నప్పటికీ దాతలు తక్కిన కాలేయ భాగంతో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలుగుతున్నారు. కోల్పోయిన భాగాన్ని పునర్నిర్మించుకోగల శక్తి ఉన్నందున కొద్ది వారాలలోనే దాత కాలేయం పూర్వ పరిమాణానికి పెరుగుతుంది. అంటే దాత తాను పంచుకున్న కాలేయ భాగాన్ని తిరిగి అభివృద్ధి చేసుకోగలుగుతారు. అదే సమయంలో స్వీకర్తలో కూడా కాలేయం పూర్తిస్థాయికి ఎదుగుతుంది. కాలేయానికి ఉన్న ఈ అద్భుతమైన సామర్థ్యం వల్ల ఏ వ్యక్తి అయినా కాలేయాన్ని దానం చేయటానికి వీలు కలుగుతున్నది. అయితే, ఆ వ్యక్తి రక్తం గ్రూప్, ఆరోగ్య పరిస్థతిని పరిశీలించిన తరువాత అది స్వీకర్తకు సరిపోతుందా, లేదా అని నిర్ధారిస్తారు. మద్యపానానికి, మత్తుమందుల (డ్రగ్స్)కు అలవాటు పడినా, సంక్రమణ వ్యాధులు (ఇన్‌ఫెక్షన్లు) సోకినా, గుండె–ఊపిరితిత్తులు–నాడీ సంబంధిత వ్యాధులు ఉన్నా.. అలాంటి వారు కాలేయం దానానికి పనికిరారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేనివాళ్లు, యాభై ఏండ్లలపు వయసున్న రక్త సంబంధీకులు ఎవరైనా కాలేయ దానం చేయవచ్చు. కాలేయ దాతలు దీర్ఘకాలంలో ఎలాంటి మందులు వాడాల్సిన అవసరం రాదు. బంధువుల్లో దాతలు ఎవరూ ముందుకురాని పక్షంలో లేదా ఆరోగ్యపరంగా అర్హతలు లేనట్లయితే కాలేయ మార్పిడి అవసరమైన వారు 'జీవన్ దాన్' పథకం కింద పేరు నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. అంటే కాలేయ మార్పిడికి రెండు పద్ధతులు ఉన్నాయన్నమాట. మొదటిది, మరణించిన దాత (కెడావరిక్ డోనార్) దేహం నుంచి సేకరించిన దానిని అవసరమైన వారికి అమర్చటం. బ్రెయిన్ డెడ్ (మెదడు మాత్రం మరణించి) వెంటిలేటర్‌పై ఆధారపడిన వ్యక్తి శరీరంలోని ఇతర అవయవాలన్నీ జీవించే ఉంటాయి.

# రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే-హరీశ్‌రావు

పల్లె వెలుగు

ప్రజాక్షేత్రంలో రాజకీయ పార్టీలకు ఒడిదుడుకులు సర్వసాధారణమని, 2029 ఎన్నికల్లో మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే వస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ధీమావ్యక్తం చేశారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో బీఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన కౌన్సిలర్లు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం హరీశ్‌రావును కలిశారు.

బీఆర్‌ఎస్ కౌన్సిలర్లను అభినందించిన మాజీ మంత్రి హరీశ్‌రావు సంగారెడ్డి, ఫిబ్రవరి 23: ప్రజాక్షేత్రంలో రాజకీయ పార్టీలకు ఒడిదుడుకులు సర్వసాధారణమని, 2029 ఎన్నికల్లో మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే వస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ధీమావ్యక్తం చేశారు. సంగారెడ్డి నియోజకవర్గంలోని సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో బీఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన కౌన్సిలర్లు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం హరీశ్‌రావును కలిశారు. కొత్తగా విజయం సాధించిన కౌన్సిలర్లను మాజీ



మంత్రి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ స్వల్ప మెజార్టీతో ఓటమి చెందిన కౌన్సిలర్ అభ్యర్థులు నిరుత్సాహపడొద్దన్నారు. 2029 ఎన్నికల్లో మరోసారి బీఆర్‌ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గెలుపొందిన కౌన్సిలర్లతో పాటు పోరాడి ఓడిన అభ్యర్థులను కూడా అభినందిస్తూ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ప్రజ ల ఆశీస్సులు, కార్యకర్తల కృషితో మళ్లీ రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం హరీశ్‌రావును కలిశారు. కొత్తగా విజయం సాధించిన కౌన్సిలర్లను మాజీ మంత్రి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ స్వల్ప మెజార్టీతో ఓటమి చెందిన కౌన్సిలర్ అభ్యర్థులు నిరుత్సాహపడొద్దన్నారు. 2029 ఎన్నికల్లో మరోసారి బీఆర్‌ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గెలుపొందిన కౌన్సిలర్లతో పాటు పోరాడి ఓడిన అభ్యర్థులను కూడా అభినందిస్తూ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. గెలుపొందిన కౌన్సిలర్లతో పాటు పోరాడి ఓడిన అభ్యర్థులను కూడా అభినందిస్తూ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ప్రజ ల ఆశీస్సులు, కార్యకర్తల కృషితో మళ్లీ రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com